మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 05.05.2026 | సంపుటి : 01 | సంచిక : 119 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 05.05.2026 | Volume : 01 | Issue : 119 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006



## తమిళనాడు కొత్త చరిత్ర
# ఆవిష్కృతం

● ద్రవిడ పార్టీల పాలనకు చరమగీతం ● అనూహ్యంగా దూసుకు వచ్చిన విజయ్ పార్టీ ● మ్యాజిక్ ఫిగర్‌కు చేరువగా టివికె ● ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందు చేసిన ఫలితాలు ● తమిళనాడు సిఎం స్టాలిన్ ఘోర పరాజయం ● ఆయన బాటలోనే అత్యధిక మంత్రులు ఓటమి

● పెద్దగా ప్రభావం చూపని బిజెపి నేతలు

**చెన్నై,మే 4 :** తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతమయ్యింది. అనూహ్యంగా దూసుకు వచ్చిన నటుడు విజయ్ పార్టీ తమిళనాట జెండా పాతింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ ద్రవిడ పార్టీలను మట్టి కరిపించింది. అధికార డిఎంకెను ఓ కుమ్ము కుమ్మింది. తమిళనాట హిందీ వ్యతిరేకత, దక్షిణాదికి అన్యాయం అంటూ హుంకరించిన సిఎం స్టాలిన్ పార్టీ ఓడడమే గాకుం డా స్వయంగా ఆయన కూడా ఓడిపోయారు. తెలం గాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళిసై సైతం వరుసగా రెండోసారి ఓటమిదిశలో ఉన్నారు. ఒకప్పటి తన అనుచరుడు, డిఎంకె పార్టీ నేత చేతిలో దారుణంగా ఓటమి చెందారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం విజయం దిశగా మిగతా2లో...



# ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

● భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు ● భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు ● బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి ● గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం ● అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం ● తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా ● బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ

**న్యూఢిల్లీ,మే 4 :** ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు. నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. మిగతా2లో...

## కేరళలో రేవంత్ ప్రచారం
# పనిచేసింది

● వ్యూహాత్మకంగా ప్రచార సరళి ● కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్ గౌడ్ తదితరుల ప్రశంసలు



**హైదరాబాద్,మే 4 :** కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఘన విజయం సాధించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. కేరళలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, నాయకులు ప్రచారం నిర్వహించడం.. తెలంగాణ పాలన చూసి ఓట్లు వేయాలని కోరడం చాలా ప్రభావం చూపించింద న్నారు. కేరళలో విజయం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని.. మరోసారి విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని వెల్లడించారు. తమిళనాడులో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు మిగతా2లో...



## ఆ మూడు రాష్ట్రాలు మార్పు కోరుకున్నాయి

- ఎన్‌డిఎ విజయంపై పవన్ అభినందనలు

**అమరావతి,మే 4 :** తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రజలు ఈసారి మార్పును బలంగా కోరుకున్నారని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆ మార్పును తమ తీర్పు ద్వారా స్పష్టంగా తెలియజేశారని పేర్కొన్నారు. అస్సాం, మిగతా2లో...

## ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్



2లో



## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం
- శనగ పంట చేతికి వచ్చినా కొనుగోళ్లు ఏవీ
- సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్

**సంగారెడ్డి,మే 4 :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు వచ్చి మోసం చేశారని విమర్శించారు.రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం మిగతా2లో...

## దళపతి విజయ్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

వివరాలు 2లో

## అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

- ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు ఆదేశాలు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్,మే 4 :** అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా మిగతా2లో...

# తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

● ఇండియా కూటమికి ఈ ఫలితాలు చెంపపెట్టు

● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు



**హైదరాబాద్,మే 4 :** తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచం దర్‌రావు అన్నారు.
ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. గత 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో భాజపా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.అస్సాంలో మూడోసారి భాజపా కూటమి అధికారంలోకి వస్తోందన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందించాం కాబట్టే.. అస్సాంలో మళ్లీ తమ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి మిగతా2లో...

# బెంగాల్ గెలుపుతో విపక్షాల్లో వణుకు

● తెలంగాణలోనూ బిజెపి గెలుపు తథ్యం ● అత్యంత ప్రతిష్టాత్మకంగా 10న ప్రధాని సభ:ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి



**హనుమకొండ,మే 4 :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సాధించిన ఘన విజయం తర్వాత విపక్షాల్లో వణుకు మొదలైందని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. హనుమకొండలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. 2028 అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేసేందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న హైదరాబాద్ వస్తున్నారని చెప్పారు. లక్ష మందితో ఈ భారీ సభ అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా జరగనుందన్నారు.

మిగతా2లో...

# తమిళనాడు కొత్త చరిత్ర ఆవిష్కృతం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. మంత్రులు చాలామంది ఇంటి ముఖం పట్టారు. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టివికె 108 స్థానాల్లో, 59 స్థానాల్లో డిఎంకె, 44 స్థానాల్లో అన్నాడీఎంకే అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో టివికె విజయ కేతనం ఎగురవేసింది.వాస్తవానికి ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి పోటీ ఇచ్చింది. తిరుచిరాపల్లి, తాంజావురు, కరూర్, పెరంబలూరు, అరియాలూరు, నాగపట్టణం, తిరువరూరు, పుడుకొట్టై, మలదుతరై జిల్లాలో టివికె గట్టి పోటీనిచ్చింది. దీంతో దళపతి ఇక కొత్త సిఎంగా కావడం అనివార్యం అయ్యింది. చిన్నా చితక పార్టీలు లేదా అన్నడిఎంకెతో పొత్తు కుదిరితే సరిపోతుంది. మొత్తంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం ద్వారా ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, దశాబ్దాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న ద్రావిడ పార్టీలను విస్మయానికి గురిచేశారు. తాజా ట్రెండ్స్ ప్రకారం, విజయ్ నేతృత్వంలోని టీవీకే ఏకంగా 109 స్థానాల్లో ముందంజలో ఉండి, రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది. సినిమా స్టార్‌లు రాజకీయాల్లో రాణించలేరన్న అపవాదును చెరిపివేస్తూ, విజయ్ తన సినీ పాపులారిటీని ఓట్లుగా



మార్చుకోవడంలో సఫలమయ్యారు. తద్వారా దివంగత నేతలు ఎన్టీ రామారావు, ఎంజీ రామచంద్రన్, జయలలిత వంటి దిగ్గజాల సరసన ఆయన నిలిచారు. 1977 తర్వాత తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకే కాకుండా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయడం ఇదే తొలిసారి.పార్టీ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ.. 'ఇది కుటుంబ రాజకీయాలకు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. ఎవరి మద్దతు లేకుండానే మేము సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం' అని ధీమా వ్యక్తం చేశారు. విజయ్ నివాసం వద్ద ఆయన కుటుంబ సభ్యులు పార్టీ గుర్తు అయిన 'విజిల్' సాంగ్‌తో సంబరాలు చేసుకున్నారు. మెజారిటీ మార్కు 118కి టీవీకే చేరువలో ఉంది. చిన్న పార్టీల మద్దతుతో లేదా స్వతంత్రంగా విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ, జెండాలు ఊపుతూ పండుగ చేసుకున్నారు. ఇకపోతే ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓడిపోయారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన..టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం ఈ ఎన్నికల్లో విజయం సాధించలేక పోయారు. 1996 తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ టీవీకే గెలుపు దిశగా దూసుకుపోతోందిఅయితే టీవీకే మెజారిటీకి అతి దగ్గరలో ఆగిపోయిన పక్షంలో ఆ పార్టీ మద్దతు తీసుకునే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, సెక్యులర్ ప్రొగ్రసివ్ అలెయెన్స్‌లో భాగంగా డీఎంకేతో కాంగ్రెస్, సీపీఎం పొత్తు పెట్టుకున్నాయి. ట్రెండ్స్ ప్రకారం కాంగ్రెస్ 5 స్థానాల్లో, సీపీఐ రెండు స్థానాల్లో, సీపీఎం ఒక స్థానంలో గెలుపునకు చేరువలో ఉన్నాయి. డీఎంకేతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్నప్పటికీ ఆ పార్టీలోని కొందరు టీవీకే పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్‌లోని ఒక వర్గం మొదట్నించీ పట్టుపడుతోంది. అయితే చివరి నిమిషంలో డీఎంకేతోనే కలిసి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తీసుకునే అవకాశాలు బలంగా ఉన్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా ప్రభుత్వం ఏర్పాటులో భాగంగా టీవీకే ఇటు కాంగ్రెస్‌తో పాటు ఐయూఎంఎల్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీల సాయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. డాక్టర్ అన్బుమణి రామదాస్ సారథ్యంలోని పీఎంకే మద్దతును కూడా టీవీకే కూడగట్టవచ్చని చెబుతున్నారు. ఏదిఏమైనా పూర్తి ఫలితాలు వెలువడిన తర్వాతే టీఎంకే వ్యూహరచన ఉంటుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.

# ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టాక ఆయన మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కలలుగన్నారని, అది ఇన్నేళ్ల తర్వాత వాస్తవ రూపం దాల్చిందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇచ్చారని చెప్పారు. బెంగాల్‌లో మార్పుకోరుతూ పవనాలు బలంగా వీచాయని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని ప్రశంసించారు. స్సాంలో బీజేపీ–ఎన్డీయేను ప్రజలు మరోసారి ఆశీర్వదించారని, అభివృద్ధికి ప్రజలు బాసటగా నిలిచారని ప్రధాని కొనియాడారు. తిరుగులేని తీర్పునిచ్చిన అస్సాం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధికి భరోసాగా ఉంటామన్నారు. దశాబ్దాలుగా పార్టీ, కూటమి ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన బీజేపీ–ఎన్డీయే కార్యకర్తలను అభినందించారు. ముఖ్యమంత్రి ఎన్.రామస్వామి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం టాక్ రికార్డు, సుపరిపాలనకు మరోసారి పట్టం కట్టిన పుదుచ్చేరి ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. ఎన్డీయేకు మద్దతుగా ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు, వారి జీవనప్రమాణాల మెరుగుదలకు తాము ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. తమిళనాడు ప్రగతి, ప్రజాక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, ఢిల్లీ

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా గోస పుచ్చుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులకు సమయానికి రైతుబంధు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా అన్నదాతలను వేధిస్తోందని అన్నారు. ఆంక్షలు లేకుండా పంటలు కొన్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరి, జొన్నలు, శనగ పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ కదం తొక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే వారం రోజుల పాటు కొనుగోలు కేంద్రాలను పరిశీలిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

## ● తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం

## ● టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్



**హైదరాబాద్,మే 4 :** ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థలు, నాయకుల అధికార దాహంతో ప్రజలు విసిగిపోయారని, భ్రష్టుపట్టిన ఈ చరిత్రను మార్చడానికి కొత్త రాజకీయ శక్తులు ఉద్భవించాల్సిన సమయం ఆసన్నమైందని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాదని, అది దేశం మొత్తానికి ఒక బలమైన సంకేతమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం.. తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసిగిపోయారని భావిస్తున్న కవిత, తన కొత్త పార్టీని ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా వచ్చిన మార్పును ఉదహరిస్తూ, తెలంగాణలో కూడా అటువంటి మార్పు అనివార్యమని కవిత పరోక్షంగా హెచ్చరించారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న పార్టీలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని.. అందుకే ప్రజలు ఇప్పుడు కొత్త గొంతుక కోసం ఎదురుచూస్తున్నారని ఆమె ఈ పోస్ట్ ద్వారా చెప్పుకొచ్చారు. పాత రాజకీయ శక్తుల వల్ల వ్యవస్థ దెబ్బతిందని, దానిని ప్రక్షాళన చేయాలంటే సరికొత్త సిద్ధాంతాలతో కూడిన నాయకత్వం రావాలని ఆమె బలంగా విశ్వసిస్తున్నారు. తన పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' కొత్తది కావడం వల్ల, ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారుతుందని, పాత శక్తులకు కాలం చెల్లి కొత్త శక్తులు అధికారంలోకి వస్తాయని ఆమె ధీమాగా ఉన్నారు. మార్పు అనేది సమాజానికి సహజమని, తమిళ ప్రజల చైతన్యం తెలంగాణలో కూడా కనిపిస్తుందని ఆమె విశ్లేషించారు. కవిత మాటలు అధికార పక్షాలకు సవాలు విసిరేలా ఉండటమే కాకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఆమె తన పార్టీ పాత్రను ఎంత కీలకంగా భావిస్తున్నారో స్పష్టం చేస్తున్నాయి.తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసిన వేళ, తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కవిత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# ఆ మూడు రాష్ట్రాలు మార్పు కోరుకున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తమ ప్రాభవాన్ని నిలబెట్టుకున్న ఎన్డీఏకు ఈ సందర్భంగా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రజల నమ్మకాన్ని పొందేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొన్ని సంవత్సరాలుగా కృషి చేశారని, ఇప్పుడు దానికి ఫలితం దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వం లో పశ్చిమ బెంగాల్ ఉంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సురక్షితంగా ఉంటామన్న విశ్వాసంతోనే ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని పవన్ అన్నారు. ఈ భారీ విజయానికి భాగస్వాములైన మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ నేత సువేందు అధికారికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అస్సాం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి మరోమారు విజయాన్ని సాధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు, పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమికి విజయాన్ని మళ్లీ అందించిన ఎన్.ఆర్.కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి రంగసామికీ పవన్ అభినందనలు తెలిపారు. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే మంచి విజయాన్ని సాధించిన విజయ్‌ను మనసారా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్నాడీఎంకే– బీజేపీ కూటమి పోరాటం బలంగా సాగిందని, అదే విధంగా కేరళంలోనూ మెజారిటీ ఓటర్లు మార్పునే కోరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ నాయకత్వానికి కూడా డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల పోరాటంలో విజయం సాధించిన అందరికీ పవన్ కల్యాణ్ పేరుపేరున శుభాభినందనలు తెలియజేశారు.

# బెంగాల్ గెలుపుతో విపక్షాల్లో వణుకు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో కూడా ఎస్ఐఆర్ అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. 'వచ్చే రెండు రోజులు కేసీఆర్‌కు టీవీని దూరంగా ఉంచండి, లేదంటే ఆయనకు గుండెపోటు వచ్చే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. కొందరికి పార్టీలు పెట్టడం, డబ్బులు వసూలు చేయడం బిజినెస్‌గా మారిందని, కేసీఆర్‌తో ఎలాంటి పొత్తులూ ఉండన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రెండేళ్లు నాన్చి సీబీఐకి అప్పగించారు. సీబీఐ తన పని తాను చేసుకుపోతుంది. తెలంగాణలో ఆస్తులు అమ్ముకుంటే తప్ప ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చే పరిస్థితి లేదు. ఇక రాష్ట్రంలో అభివృద్ధి పనుల గురించి ఏం మాట్లాడతాం. సన్నబియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ అంటున్నారు.. వాస్తవానికి ఆ బియ్యం ఇస్తుంది నరేంద్ర మోదీనే. కేసీఆర్ పెట్టిన పంగనామాలను రేవంత్ రెడ్డి కంటిన్యూ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని అన్నారు.

# కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఈ ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి సమీక్ష చేసి.. మరింత బలోపేతం అయ్యేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ విజయం సాధించింది. ఈ విజయం వెనక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. యూడీఎఫ్ విజయంలో సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కేరళ సీఎం విజయన్‌పై.. రేవంత్ రెడ్డి నేరుగా విమర్శలు ఎక్కుపెట్టారని గుర్తు చేశారు. కేరళ అభివృద్ధిపై విజయన్‌ను నిలదీయడం తోపాటు లేఖలు కూడా రాశారని పేర్కొన్నారు. అదే సమయంలో తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేరళ ప్రచారంలో రేవంత్‌రెడ్డి వివరించారన్నారు. ఒక్క డైలాగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల దశను మార్చారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కొనియాడారు. ఆయన బ్రాండ్ కేరళలో ఉపయోగపడిందన్నారు. విజయన్ టైం అయిపోయిందని రేవంత్ ముందే చెప్పారని గుర్తు చేశారు. కేరళ ఎన్నికల్లో ఆయన ప్రసంగాలు పార్టీ అభ్యర్థుల విజయాలకు దోహదపడ్డాయన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆ రాష్ట్ర ప్రజలను తన ప్రసంగాలతో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కేరళ ప్రజలకు వివరించారన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.2001.96 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. రానున్న 3 నుంచి 4 రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి.వర్షాల తీవ్రత ఎక్కు వగా ఉండే అవకాశం ఉన్నందున నల్గొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకో వాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైనన్ని తార్పాలిన్లు (పాలీథిన్ కవర్లు) సిద్ధంగా ఉంచాలి. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేలా అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందు బాటులో ఉండాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి' అని అన్నారు.

# తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు. కూకట్‌పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు.

# దళపతి విజయ్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు



**అమరావతి,మే 4 :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అధినేత, దళపతి విజయ్ గెలుపొందడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. దళపతి విజయం సాధించడంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తమిళ ప్రజలకు సేవ చేసే దిశగా విజయ్ కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఆ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చంద్రబాబు కోరారు. 'తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో విజయ్‌కు లభించిన అద్భుత విజయం పట్ల వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రజలకు సేవ చేసేందుకు చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఆ రాష్ట్ర ప్రజల పురోగతి, శ్రేయస్సుకు అర్థవంతంగా తోడ్పడేందుకు విజయ్ చేస్తున్న కృషికి సంపూర్ణ విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు.

# నేల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం సాగు ఖర్చు తగ్గిద్దాం

- సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. శ్రావణ్ కుమార్
- నాగరాజు పల్లి లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**నల్లబెల్లి, మే 4 ప్రజావాణి :**రైతులు అధిక రసాయనాల వినియోగాన్ని తగ్గించి, శాస్త్రీయ పద్ధతులతో సాగు ఖర్చును తగ్గించుకోవాలని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. శ్రవణ్ కుమార్ సూచించారు. సోమవారం నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ, వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సంయుక్త ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడడంలో రైతులే కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.పంటలకు అవసరానికి మించి యూరియా వాడటం వల్ల సాగు ఖర్చు పెరగడమే కాకుండా భూసారం దెబ్బతింటుందని హెచ్చరించారు.ఒకే రకమైన పంటను సాగు చేయకుండా, పంట మార్పిడి పద్ధతిని పాటించడం ద్వారా సుస్థిర ఆదాయం పొందవచ్చని వివరించారు.రసాయన మందుల వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని కోరారు.అందుబాటులో ఉన్న సాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం బయోటెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ వై. హరి మాట్లాడుతూ. ప్రస్తుతం మార్కెట్‌లో మంచి గిరాకీ ఉన్న వరి రకాలు, వాటి దిగుబడి సామర్థ్యం ప్రత్యేక లక్షణాల గురించి రైతులకు కూలంకషంగా వివరించారు.మండల వ్యవసాయ అధికారి (ఏఓ) రజిత బన్న మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీ పథకాలు, వాటిని పొందే విధానంపై రైతులను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ శోభన, పంచాయతీ కార్యదర్శి విష్ణు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అదనపు దోపిడీ పై కలెక్టర్ కు ప్రజావానిలో వినతి పత్రం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 04:**కొనుగోలు కేంద్రాల్లో అదనపు దోపిడీ పెద్దపల్లి జిల్లాలో రైతుల పరిస్థితి రోజు రోజుకు దయనీయంగా మారుతోంది. ఒకవైపు మారుతున్న వాతావరణ పరిస్థితులు రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంటే, మరోవైపు ప్రభుత్వ యంత్రాంగం నుండి ఆశించిన స్థాయిలో సహకారం లేకపోవడంతో అన్నదాతలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ రోజు రైతుల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ: పెద్దపల్లి నియోజకవర్గంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం పేరుతో దళారులు, నిర్వాహకులు రైతులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందాలన్న ఆశలు నెరవేరడం లేదన్నారు.జిల్లాలో ఎకరానికి 32 క్వింటాళ్లకు పరిమితి విధించడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆన్లైన్ ట్రక్ షీట్ విధానం తొలగించి పాత పద్ధతిలో ధాన్యం సేకరణ జరుగుతోందని విమర్శించారు. పీఏసీఎస్‌ల కాలపరిమితి ముగిసి సంవత్సరం గడిచినా, ధాన్యం సేకరణ, ఎరువుల పంపిణీ వంటి వ్యవహారాలను పర్యవేక్షించే వ్యవస్థ సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు పేరుకుపోయి ఉన్నాయని, వర్షాలు పడితే రైతులకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. లారీలు రాకపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) కంటే తక్కువకు దళారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లతో పాటు మొక్కజొన్నను కూడా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. మొక్కజొన్నకు ఎకరానికి 25 క్వింటాళ్ల పరిమితి విధించడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. మద్దతు ధర రూ. 2400 ఉన్నప్పటికీ, మార్కెట్లో రూ. 1800 మాత్రమే దక్కుతోందని, ప్రతి క్వింటల్‌కు రూ. 600 నష్టం వస్తోందన్నారు. ఎన్నికల ముందు ప్రతి పంటకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 23 పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తూ, రైతు ఉత్పత్తి ఖర్చుపై కనీసం 50 శాతం లాభం వచ్చేలా ధరలు నిర్ణయిస్తోందన్నారు. గన్నీ బ్యాగులు, హమాలీ, రవాణా ఖర్చులను కూడా కేంద్రం భరిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నెల రోజులుగా మండుటెండల్లో రైతులు ధాన్యం కుప్పల వద్ద తిండి, నీళ్ల సౌకర్యం లేక కష్టాలు పడుతున్నారని, వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, బీజేపీ మీకు అండగా ఉంటుందని తెలిపారు. "బతికి పోరాడుదాం మన హక్కులు సాధించుకుందాం" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శిలావేరు ఓదెలు, నల్ల మనోహర్ రెడ్డి, భూషణ వేణు, శ్రీనివాస్ గౌడ్, మౌటం నర్సింగం, పర్శసమయ్య, వెల్లంపల్లి శ్రీనివాస్, గానబోయిన రాజేందర్, శివంగారి సతీష్, తుడి రవీందర్, ఫహీమ్, చాతారాజు రమేష్, మొర మనోహర్, ప్రమోద్, పెండ్యాల కుమార్, తిరుపతి రాజేంద్ర ప్రసాద్, మహేష్, బండ కరుణాకర్, జెట్టి రాజు, సతీష్ రాజు, నూనెటి వెంకటేష్, వేల్పుల సత్యం, బొల్లం వేణు, గొట్టాముకుల శ్రీనివాస్, మిట్టపల్లి వెంకటేష్, మల్లారెడ్డి, విజయ్, సంతోష్, శివ, ఇరుగురాల భానుచందర్, ఓల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి గుడిలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 04:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు , అర్చనలు సమర్పించి రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు , సుఖ శాంతులు కలగాలని , ఆలేరు నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి సాధించాలని వీరభద్ర స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు , మహిళలు , యువత , పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విప్ బీర్ల అయిలయ్య గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఆత్మీయంగా అడిగి తెలుసు కున్నారు. తాగునీరు , రహ దారులు , విద్యుత్ , ఇండ్ల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదాలే నాకు బలం...ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడం నా బాధ్యత అని విప్ ఆలేరు శాసనసభ్యులు స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం , గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# బీరప్ప స్వామి పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 04:**యాదాద్రిభువనగిరి జిల్లా ముట్టకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించిన బీరప్ప స్వామి పండుగ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అయిలయ్య స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని , వారి ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామీణ సంప్రదాయాలు , ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి పండుగలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని , యువత సంప్రదాయాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని , అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులుపార్టీ నాయకులు, అధికారులు గ్రామ పెద్దలు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే...

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 04:**యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నమూనా గృహం ద్వారా ఇళ్ల నిర్మాణంపై ప్రజలకు స్పష్ట మైన అవగాహన కలుగు తుందని , నాణ్యమైన గృహ నిర్మాణ విధానాలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి కుటుంబం సొంత గృహాన్ని నిర్మించు కోవాలని ఆయన పిలుపు నిచ్చారు. పథకం అమలులో అధికారులు సమర్థవంతంగా పనిచేస్తూ , ప్రజలకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ , మండల , గ్రామాల ప్రజా ప్రతినిధులు , అధికారులు , పార్టీ నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పాతర్లపాడు లో అగ్నిప్రమాద బాధితులను రైతులను పరామర్శించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,డిసిసి మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్..







**మన ప్రజావాణి మధిర ఆర్ సి మే 4:**చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో గత రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదం లో మొక్కజొన్న పంట తో పాటు సుమారు ముప్పై గొర్రెల వరకు మృత్యువాత పడ్డాయి..విషయం తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,డీసీసీ మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ గ్రామానికి వెళ్లి అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించారు..ఘటన జరిగిన తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు..బాధితులు అధైర్య పడవద్దని ప్రభుత్వం ద్వారా వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు...ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబటి వెంకటేశ్వరావు, గోవిందారావు,మడుపల్లి భాస్కర్,బందెల నాగార్జున,పాతర్లపాడు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..

# రేకొండలో పశు వైద్యశాల భవనానికి భూమిపూజ



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురు మామిడి):**గ్రామ పశుపోషకుల ఎన్నో ఏళ్ల ఆశలు నెరవేరే దిశగా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామం కీలక ముందడుగు వేసింది. పశువులకు తక్షణ వైద్య సేవలు అందించే లక్ష్యంతో స్థానిక పాలకేంద్రం పక్కన నిర్మించనున్న నూతన పశువైద్యశాల భవనానికి సోమవారం రోజున ఘనంగా భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంది తిరుపతి రెడ్డి పనులను ప్రారంభించి మాట్లాడుతూ... పాలకేంద్రం సమీపంలోనే ఈ భవనం నిర్మించడం వల్ల పాడి రైతులకు పశువులను తీసుకురావడం ఎంతో సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఇకపై టీకాలు, అత్యవసర చికిత్సల కోసం దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే సేవలు అందుతాయని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లేపు సంపత్ ,డీసీసీ ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, జిల్లా కార్యదర్శి సాంబారీ బాబు, మాజీ డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదెపాక సునీల్, ఏఈ నిరంజన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ జేరిపోతుల శ్రీనివాస్, కారోబార్ పీరల్ల రాజు, వార్డు సభ్యులు గాదేపాక ఉమ, పిట్టల సరోజన, వెంకట్రాజయ్య, మ్యకల ఈశ్వరవ్వ,నాయకులు దోమ శ్రీనివాస్ రెడ్డి, జున్నూరి ఐలయ్య, అరిగెల అనిల్, చెంచాల ప్రభాకర్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ చిరకాల వాంఛ నెరవేరుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# మేడే స్ఫూర్తితో ఉపాధి హామీ రక్షణకై పోరాడుదాం



**బెస్తపల్లి. మన ప్రజా వాణి.** మంతని మండలం బెస్త పల్లి చి ల్లపల్లి గ్రామంలో ఈరోజు ఉపాధి హామీ కూలీల మధ్యన మేడే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రెండు పూటల ఫోటో విధానం వలన కూలీలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మండుటెండలో గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని అన్నారు కూలీల బకాయిలు వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేవని అన్నారు మేడే స్ఫూర్తితో ఉపాధి హామీ రక్షణకై పోరాడుదాం అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# వైభవంగా రైతు వారోత్సవాలు

- నేల పరిరక్షణే లక్ష్యంగా సాగాలి రైతులకు శాస్త్రవేత్తల పిలుపు



**నల్లబెల్లి, మే 4 ప్రజావాణి:** మండలంలోని రైతు వేదికలు సోమవారం సందడిగా మారాయి. 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు వారోత్సవ కార్యక్రమం మండలంలోని నల్లబెల్లి, నారక్కపేట, కన్నారావుపేట, ముచ్చింపుల, మేడిపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, సేకరించిన నమూనాల ఆధారంగా రూపొందించిన భూసార పరీక్ష కార్డులను పంపిణీ చేశారు.నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని వ్యవసాయ అధికారి బి.రజిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో నేల పరిరక్షణ ప్రమాణం చేయించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, భూసారాన్ని పెంపొందించే దిశగా రైతులు అడుగులు వేయాలని కోరారు.రాబోయే వానకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు అధికారులు దిశానిర్దేశం చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే వరి రకాలపై అవగాహన కల్పించారు.ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ఆయిల్ పామ్ సాగులో ఉన్న లాభాలను వివరిస్తూ రైతులను ఈ పంట వైపు మళ్లాలని ప్రోత్సహించారు.విత్తన శుద్ధి నుంచి ఎరువుల యాజమాన్యం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు విశ్వ భాను, శివ, శ్రీకాంత్, మహేందర్, వినూషతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, అభ్యుదయ కర్షకులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సంనికి కూలిన రేకులు

● బంగారు నాయక్ పశువుల పాక రేకులు



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 04:** అడవిదేవులపల్లి మండలం బంగారుకుంట గ్రామపంచాయతీ లో నిన్న గాలి బీభత్సంగా రావడంతో పశువుల కొట్టం రేకుల పై కప్పు లేచి కింద పడటం జరిగింది బంగారు కుంట తండా లో బంగారు నాయక్ పశువుల కొట్టం పశువుల పాక రేకులు ధ్వంసం అయినవి అధికారులు స్పందించి ప్రభుత్వం తాగు సహాయం చేయాలి అని కోరిన బంగారుకుంఠ తండ గ్రామస్తులు

# అల్లపల్లి రైతు వేదికలో 'రైతు వారం' విజయవంతం



**మన ప్రజావాణి। పినపాక నియోజకవర్గం। ఏప్రిల్ 4:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లపల్లి మండలంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న 'రైతు వారం' కార్యక్రమం భాగంగా అల్లపల్లి రైతు వేదికలో మట్టి ఆరోగ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు భారీ సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మట్టి నమూనా సేకరణ విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. సరైన పద్ధతిలో మట్టి నమూనాలను ఎలా సేకరించాలి, పరీక్షలకు ఎలా పంపించాలి అనే అంశాలను వేదికపైనే డెమో ద్వారా వివరించారు.మట్టి పరీక్షల ఆధారంగా రైతులకు మట్టి ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్డుల ద్వారా మట్టిలోని పోషకాల స్థితిని తెలుసుకుని, పంటలకు అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు.అలాగే ఎరువుల వినియోగంలో 4= సూత్రం (సరైన ఎరువు, సరైన మోతాదు, సరైన సమయం, సరైన విధానం)పై అవగాహన కల్పించారు. నానో యూరియా వినియోగం, సహజ వ్యవసాయం ప్రాముఖ్యతపై కూడా రైతులకు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో రామానుజగూడెం, అనంతోగు గ్రామాల సర్పంచులు పాల్గొని రైతులకు మార్గదర్శకాలు అందించారు. వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చికోడ్‌లో ఉపాధి హామీ పనులపై అధికారుల పర్యవేక్షణ

● ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం వేళల్లోనే పనులు పూర్తి చేయాలని సూచన



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీఓ లచ్చాలు, సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు పరిశీలించారు. వేసవి ఎండ తీవ్రత పెరిగే ముందు కూలీలు ఉదయం 7 గంటలకే పనులకు హాజరై త్వరగా పూర్తి చేసుకుని వెళ్లాలని ఎంపీడీఓ లచ్చాలు సూచించారు.పని ప్రదేశాల్లో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు మాట్లాడుతూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై రైతులకు అవగాహన సదస్సు



**చింతలపాలెం మే 4 ( ప్రజావాణి) :**మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు దొండపాడు లోని రైతు వేదికలో రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులకు ఏఈఓ భవాని మట్టి నమూనా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో దొండపాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండవీరారెడ్డి గ్రామ పంచాయతీ వైస్ చైర్మన్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లిఫ్ట్ చైర్మన్ మల్లెల వెంకటరెడ్డి, వార్డ్ నెంబర్లు పంట రామలింగారెడ్డి,నరసింహారావు విజయ, కలగొట్ల చిన్న వెంకటరెడ్డి, మరియు రైతులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాలని వినతి



**ప్రజావాణి //గోదావరిఖని :**పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్సీ, ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవీందర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ సమక్షంలో త్వరలోనే అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవ్వంపెల్లి సతీష్, దావు రమేష్, ఇరుగురాల భాగ్యలక్ష్మి, ప్రభాకర్, పర్ష విజయ్ పాల్గొన్నారు.

# వేములవాడలో స్వర్ణకారుల భారీ ర్యాలీ

● సామూహిక దుకాణాల బంద్ విజయవంతం



**వేములవాడ, / ప్రజావాణి:**వేములవాడ పట్టణంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా స్వర్ణకారులు పెద్ద సంఖ్యలో ర్యాలీగా పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా స్వర్ణకారులు సామూహికంగా దుకాణాలను మూసివేసి బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. రెడీమేడ్ జ్యువెలరీ షాపుల పెరుగుదల వల్ల సంప్రదాయ స్వర్ణకారుల ఉపాధి దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వృత్తిని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ర్యాలీలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, స్వర్ణకారుల జీవనోపాధిని రక్షించే విధంగా ప్రత్యేక విధానాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కత్రోజు శ్రీనివాస్ కోశాధికారి రాము గౌరవ అధ్యక్షులు పొలాస శంకరయ్య సత్తయ్య సుంకోజు రాజు కార్తీక్ రాకేష్ రాజేష్ కందుకూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలి...

● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 04** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు , పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వాకిటి శ్రీహరి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర , రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో రక్షణ చర్యలు తీసు కోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రాంతంలో ఉంచుకోవాలని అన్నారు. గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరి పోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా తాగునీరు , షామియానా , ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. తేమ యంత్రాలు , ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఎక్కడ కూడా జాప్యం చేయకూడ దన్నారు. హమాలీలు , వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు గ్రామ , మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలన్నారు. మే నెల చివరి కల్లా 80 శాతం ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేయాలన్నారు. ఈ వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ అన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగ్ లు సరిపడా ఉండేలా చూసుకోవాలని , అలాగే ఏ రోజుకు ఆరోజు ధాన్యం కొనుగోలు వివరాలను తెలియజేయాలని , ఓపీఎంఎస్ లో వెంటనే ధాన్యం కొనుగోళ్ల వివరాలను నమోదు చేయాలన్నారు. కొనుగోలు అయిన ధాన్యం త్వరగా దిగుమతి అయ్యేలా పర్యవేక్షించాలన్నారు.
అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని , ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు గ్రామ , మండల , జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ యాసంగి ధాన్యం సాఫీగా కొనుగోలు అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ , జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి , ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

● 34.40 లక్షల ఎంపీ ల్యాండ్స్ మంజూరు
● ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని పలు మండలాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నడుం బిగించారు. ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.34.40 లక్షలతో కొత్త చేతిపంపుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఏడాది మార్చిలోనే పలుచోట్ల చేతిపంపులు ఏర్పాటు చేయించగా 2025-26 ఆర్థిక సంవత్సర నిధులతోనే సత్తుపల్లి, మధిర, పాలేరు, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 20 మండలాల్లో ఈ పనులను చేపట్టేందుకు జిల్లా యంత్రాంగానికి ఆయన ఆదేశాలు జారీ చేశారు.
మండలాల వారీగా నిధుల కేటాయింపు ఇలా
ఉభయ జిల్లాల వ్యాప్తంగా మొత్తం 20 మండలాల్లో చేతిపంపుల ఏర్పాటు పనులను చేపట్టనున్నారు. ఏన్కూరు మండలంలో అత్యధికంగా 6 చేతిపంపుల కోసం రూ.4.80 లక్షలు మంజూరు చేయగా, లక్ష్మీదేవిపల్లి మండలంలో 5 చేతిపంపుల కోసం రూ. 4 లక్షల నిధులను కేటాయించారు. సింగరేణి మండలంలో 4 పంపులకు రూ. 3.20 లక్షలు, చంచుపల్లి, సుజాతానగర్, అశ్వారావుపేట మండలాల్లో 3 చేతిపంపుల చొప్పున ఒక్కో మండలానికి రూ.2.40 లక్షల నిధులు అందనున్నాయి.
అదేవిధంగా వైరా, బోనకల్, మధిర, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట మండలాల్లో ఒక్కో మండలంలో రెండేసి చేతిపంపుల చొప్పున రూ. 1.60 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఇక కొణిజర్ల, ముదిగొండ, తల్లాడ, నేలకొండపల్లి, ఎర్రుపాలెం, కల్లూరు, కొత్తగూడెం, చంద్రుగొండ మండలాల్లో ఒక్కో చేతిపంపు ఏర్పాటుకు రూ. 80 వేల చొప్పున నిధులను కేటాయించారు. ఈ నిధులన్నీ కూడా గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా ఖర్చు చేయనున్నారు.
యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
ఎంపీ రఘురాం రెడ్డి
ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 43 పనులకు వెంటనే పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎంపీ రఘురాం రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య తలెత్తకుండా ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పలాస మెడికల్ దుకాణాల షాపుల్లో యాజమానులోనీ కొందరికి కోపము వచ్చింది..

■ మా మెడికల్ షాపులపై కథనాలు రాస్తే పెన్ను కప్పు మూసేస్తాం.
■ కొన్న మందులకు బిల్లు ఇచ్చేది లేదు..
■ డాక్టర్ సీటీ లేకుండా మందులు అమ్మకాలు చేస్తాం..
■ మాపై చర్యలు తీసుకొనే దెవరు?
■ మందులు షాపుల్లో నిబంధనలు అమలు చేయడం లేదన్న ప్రజావాణి వార్తకు అధికారులు జోక్యం చేసుకోలేదు..
■ మందులు షాపుల యజు మానులకు ప్రజావాణి ప్రతినిధి పై ఆగ్రహం వచ్చింది










**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో కూడా పలాస జంట పట్టణాల్లో నీ మెడికల్ షాపుల్లో జరుగుతున్న మోసాలపై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. ఇదే సమస్య పై ప్రజావాణి ప్రతినిధి వార్తలు రాస్తే మందులొల్లకి కోపము వచ్చింది. నిబంధనలు కు బిన్నంగా మందులు అమ్మకాలు చేస్తున్నాం అయినా తమకు ఎవరు ఏమి చేయలేరు. మందులు షాపుల పై కథనాలు రాసిన వారిపై ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు. డాక్టర్ సీటీ లేకుండా మందులు అమ్మకాలు చేస్తున్నాము అలగే కొన్న మందులకు బిల్లులు ఇవ్వం అంతే కాకుండా కిరాణా దుకాణాలు మాదిరిగా తెల్ల చీటి మీద కొన్న మందులకు లెక్కలు వేసి మనీ వసూళ్లు చేస్తున్నారని వినియోగ దారులు వాపోతున్నారు. ఇటీవల జరిగిన మెడికల్ క్యాంపు కు ఇచ్చిన మందులు పది రోజుల్లో డేట్ లేకుండా పోయే మందులు ఫ్రీ గా ఇచ్చారని వినియోగదారులు వాపోతున్నారు.. ఇప్పటికైన ఇక్కడ మెడికల్ షాపులపై అధికారులు తనిఖీలు చేసి వాస్తవాలు బయటకు తేవాలని వినియాయగ దారులు పేర్కొంటున్నారు.

# దారి సమస్యపై తహసిల్దార్ పార్వతి స్థల పరిశీలన



**మన ప్రజావాణి చౌడేపల్లి మే 4:**మండలంలోని కాగతి పంచాయతీ పరిధిలోని యల్లంపల్లి,యనమసానిపల్లి సమీప ప్రాంతంలో ఉన్న దారి సమస్యపై తహసిల్దార్ పార్వతి సోమవారం స్వయంగా స్థల పరిశీలన చేపట్టారు. సర్వే నెంబర్ 80లో ఉన్న దారిపై వివాదం నెలకొనడంతో, ఎల్లంపల్లికి చెందిన రవీంద్ర రెడ్డి (పీజీఆర్ఎస్) ద్వారా ఫిర్యాదు చేయగా, అధికార యంత్రాంగం స్పందించింది.ఫిర్యాదు మేరకు తహసిల్దార్ పార్వతి సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాల వాదనలు విన్నారు. సంబంధిత భూసంబంధిత రికార్డులను పరిశీలించి, దారి హక్కులపై స్పష్టతకు అవసరమైన వివరాలను సేకరించారు. సమస్యను చట్టపరంగా, న్యాయంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం తమ బాధ్యత అని తెలిపారు. ఎవరికీ అన్యాయం జరగకుండా, అందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ భరత్, వీఆర్వో కాంతమ్మ, సర్వేయర్లు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి** రైతులకు ఎలాంటి ఇబ్బందులు యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించగా.. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్టంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయలన్నారు. కొనుగోలు కేంద్రాలలో తాగు నీరు, షామియానా, ఓఆర్ఎస్, ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ శాతం చూసే యంత్రాలు ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్ లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఎక్కడా జాప్యం చేయకూడని స్పష్టం చేశారు. హమాలీలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలను గ్రామ స్థాయి, మండల స్థాయి అధికారులు నిత్యం పరిశీలించాలని ఆదేశించారు. ఈ నెల ఆఖరు వరకు 80 శాతం ధాన్యము కొనుగోలు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి గీత, జిల్లా సహకార శాఖ అధికారి రామక్రిష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాకలో కాంగ్రెస్ జోరు -- బీఆర్ఎస్‌కు షాక్



**మన ప్రజావాణి । పినపాక నియోజకవర్గం । మే 04, :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. గుండాల మండలం లింగగూడెం పంచాయితీకి చెందిన 3వ వార్డు సభ్యుడు కుంజ రామస్వామి, నాయకులు కల్తీ రామకృష్ణ దొర, కల్తీ ఆదినారాయణ, కుంజ శ్రీను, కుంజ క్రిష్ణయ్య, ఇర్ప వీరస్వామి తదితరులు తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ప్రజల ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీనే సరైన వేదికగా ఎంచుకున్నందుకు అభినందించారు. పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య, జిల్లా కార్యదర్శి ఎస్కే ఖదీర్, ఏఎంసీ డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దార అశోక్, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, పదుగోనిగూడెం గ్రామ సర్పంచ్ ఈసం సంజీవరావు, మండల నాయకులు జోగ రమేష్, ఎస్కే ఖాసీం, ఎస్కే ఇస్రార్, బొంగు చంద్రశేఖర్, సోషల్ మీడియా నాయకులు మండలోజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా పరిగి,మే 04:**హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిగి నియోజకవర్గ పరిధిలో సాగుతున్న ఇరిగేషన్ పనులు,చెరువుల అభివృద్ధి,కాలువల మరమ్మతులు,రైతులకు సాగునీటి అందుబాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వర్షాకాలానికి ముందే అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు .అలాగే గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,ఇరిగేషన్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్‌ఈ రవికుమార్,ఈఈ రేణుక,డీఈఈలు పార్థసారధి,కృష్ణారెడ్డి,ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ కేంద్రముమైన పలాస లో ప్రజా పంపిణీ బియ్యం పక్కదారిలోకి జారీ పోతున్నాయి

- రైస్ మిల్లర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు..
- అధికారులకు అన్ని తెలిసినా
- పట్టించు కోవడం లేదు
- మిల్లులు పై కానరాని అధికారుల.పర్యవేక్షణ
- పేదల బియ్యానికి ఖరీదైన రైస్ గా మార్చేస్తున్నారు...
- అధికారులు మౌనం వెనుకు అర్థిక అనుమానాలు ఉన్నాయి ..










**పలాస ప్రజావాణి ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వ పేదలకు కోసము అందిస్తున్నా రేషన్ బియ్యము పక్క దారి లోకి పోతున్నాయి. పేదల బియ్యాన్ని పెద్దోళ్ల రైస్ గా మార్చేస్తున్నారు. భారీగా లాభాలు ఆర్జిస్తున్నారు. మద్య దళారులే కీలక పాత్ర పోషిస్తున్న రేషన్ బియ్యము లో. మాయ జరుగుతుంది. నిరుపేద కుటుంబాలకు ఆకలికి అలమటించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ సన్న బియ్యం అందిస్తున్నాయి. అయితే ఈ బియ్యం కూడా పక్కదారి పడుతున్నాయి. నెలలో పదిహేను రోజులు వరకు బియ్యాన్ని రైస్ మిల్లులకు కొందరు డీలర్లు, అలాగే కొందరు బియ్యం వ్యాపారులు లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. లక్షల రూపాయలు వరకు పెట్టుబడి పెట్టి కోట్ల రూపాయలు లాభాల బాటలో ఉన్నారని ఇక్కడ చర్చ జరుగుతుంది.. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పేదల బియ్యాన్ని అక్రమంగా అమ్మకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# అమ్మపేట ఎక్స్ రోడ్డు లో కూలిన పురాతన రావి చెట్టు

- రాకపోకలకు అంతరాయం
- ముదిగొండ సిఐ మురళి ఆదేశాలతో రోడ్డు క్లియర్



**ముదిగొండ మండలం మే 4 ప్రజావాణి** ముదిగొండ నుంచి వల్లభి వెళ్లే ప్రధాన రహదారిపై అమ్మపేట ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం రాత్రి భారీ ఈదురుగాలి, వర్షం కురవడంతో పురాతన రావి చెట్టు రోడ్డుకు అడ్డంగా కూలిపోయింది. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ముదిగొండ సిఐ మురళి తక్షణమే స్పందించి, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్డును క్లియర్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సిఐ ఆదేశాల మేరకు కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు ,శ్రీను చిన్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. జెసిబి సహాయంతో రహదారిపై పడిన చెట్టును తొలగించి, రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించారు. అర్ధరాత్రి సమయంలో కూడా సకాలంలో స్పందించి ట్రాఫిక్ అంతరాయాన్ని తొలగించిన పోలీసు సిబ్బందిని స్థానిక ప్రజలు మరియు వాహనదారులు అభినందించారు.

# నకిలీ బిల్లుల వ్యవహారంలో ఉలిక్కి పడుతున్న అధికారులు..?

- పెద్దమండవ అక్రమాల వెనుక అధికారులు ఓ డీలర్ హస్తం...?
- ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న జాడలేని మైనింగ్ అధికారులు..!
- విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం
- ముదిగొండ తహసిల్దార్ రవికుమార్ వివరణ




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి:**ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పెద్ద మండవ మున్నేరు పరివాహ ప్రాంతం అక్రమార్కులకు అడ్డాగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఆదాయానికి గండికొ డుతూ ఎటువంటి అనుమతులు లేకుండా గత కొంతకాలంగా విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు లక్షలాది రూపాయలు నష్టం వాటిలో చర్యలు చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. వీటికి తోడు పట్టపగలు మిట్ట మధ్యాహ్నం అర్ధరాత్రి అనే తేడా లేకుండా నకిలీ బిల్లులతో అక్రమార్కులు చెలరేగుతూ చీకటి దందాకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ముదిగొండ మండలం పెద్దమండవ కేంద్రంగా ముదిగొండ నేలకొండపల్లి ఖమ్మం ప్రాంతాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తూ అక్రమార్కులు లక్షలాది రూపాయలు కొల్లగొడుతున్న నేపథ్యంలో మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ఇటీవల "నిఘా నిద్రపోతుంది.. దగా దండుకుంటుంది..! అనే శీర్షికన సంచలన కథనం అందించిన విషయం తెలిసిందే. ఈ కథనానికి అక్రమార్కులు అధికారులు ఉలిక్కిపడుతున్నారు. కానీ యధావిధిగా ఆదివారం నే లకొండపల్లి మండలం కు తరలించకుండా ముదిగొండలోని శివారు గ్రామాలకు గుట్టుచప్పుడు కాకుండా తరలించినట్లు తెలిసింది. ఈ నకిలీ బాగోతం వెనుక కొందరు అధికారులతో పాటు ఓ రేషన్ డీలర్ తేలికంగా వ్యవహరించినట్లు ఆరోపణలు విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. నకిలీ బిల్లులతో అక్రమార్కులు లక్షలాది రూపాయలు కొల్లగొడుతున్న సంబంధిత మైనింగ్ జిల్లా అధికారులు కనీసం పట్టించుకోకపోవడం విశేషం. కాగా అక్రమార్కులు నకిలీ బిల్లులతో రెచ్చిపోతూ అధికారులను ప్రధానంగా క్షేత్రస్థాయి అధికారులను ప్రసన్నం చేసుకొని దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా కొంతకాలం ఇందిరమ్మ ఇళ్లు సీసీ రోడ్లు లాంటి అభివృద్ధి పనులకు ఇసుకను తరలించిన అక్రమార్కులు ఇందిరమ్మ ఇల్లు మొదటి దశ పూర్తయి గృహప్రవేశాలకు సిద్ధమవుతున్న వేళ అవినీతి అక్రమాలకు పాల్పడే అధికారుల అండతో ఇసుకాసురులు నకిలీ బిల్లులతో రెచ్చిపోతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు నకిలీ బిల్లులు తయారుచేసి దందా కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ముదిగొండ మండలం పెద్ద మండవ మున్నేరు సాక్షిగా గత కొంతకాలంగా నకిలీ బిల్లులతో అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ లక్షలాది రూపాయలు వెనకేసు కుంటున్న పర్యవేక్షించాల్సిన రెవెన్యూ మైనింగ్ శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రధానంగా మైనింగ్ జిల్లా అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం వెనుక పలు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ముదిగొండ తాసిల్దారు రవికుమార్ ను మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి వివరణ కోరగా అకాల వర్షం వలన క్షేత్రస్థాయి సిబ్బంది వేరే చోట విధులు నిర్వహిస్తున్నారని రేపు క్షేత్రస్థాయిలో విచారణ చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నకిలీ బిల్లులతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వ్యవహారంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు.


9 | ప్రజావాణి తెలుగు దినపత్రిక | ఆదివారం, మే 03, 2026 | జన

నిఘా నిద్రపోతోంది.. దగా దండుకుంటుంది..!

- నకిలీ బిల్లులతో దర్జాగా ఇసుక తరలిస్తున్న అక్రమార్కులు
- పెద్ద మండవ నుండి నేలకొండపల్లికి తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి..?
- తనిఖీలు చేస్తామన్న నేలకొండపల్లి తాహసిల్దార్ రాంప్రసాద్



# వీరుల ఆశయ సాధనే లక్ష్యం .. సిపిఎం



**గరిడేపల్లి ప్రజావాణి మే 4:**గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామములో కామ్రేడ్ అందే నరసయ్య సుందర బసవయ్య 37వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది మండవ సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వీరుల శ్రమ వృధా కానివ్వం అని అన్నారు దున్నే వాడికి భూమి కావాలని త్యాగం చేసిన వీరులు అందే నరసయ్య సుందరి బసవయ్య లు అని అన్నారు పొనుగోడు గ్రామం తోనే కాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేసి పేద ప్రజలకు భూములను పంచి వ్యవసాయ కూలీలకు రేట్లు పెంచుటకు కూలి పోరాటాలు భూ పోరాటాలు నిర్వహించి శత్రుముకలను గడగడలాడించిన మహావీరులు అందె నరసయ్య సుందర బసవయ్య లు అని అన్నారు అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నందిపాటి మట్టయ్య మండ వ సైదులు సీనియర్ నాయకులు చామకూరి వెంకటప్పయ్య రామ్ తిరుపయ్య బత్తిని రాములు కే జానీ రవి వెంకన్న నరసయ్య బల్సూరు వెంకటరెడ్డి బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# గోశాలకు తరలించిన గడ్డి కట్టలు.



**ఏ క్లాస్ పూర్. మన ప్రజావాణి.** మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో బొడ్డు మహేందర్ తన పంట పొలంలో పండించిన మొత్తం గడ్డిని కట్టలు కట్టించి తన సొంత ఖర్చులతో బట్టుపల్లిలోని గోషాలకు పంపించాడు బొడ్డు మహేందర్ మాట్లాడుతూ పంట కో సుకున్న తర్వాత పశుగ్రాసా న్ని తగలబెట్టడం మహా పాపమని సమీపంలో ఉన్న గోశాలకు పశు వులకు అందజేయడం పుణ్య కార్యక్రమాలు అన్నారు బొడ్డు మహేందర్ గారికి సకల దేవతల స్వరూపమైన గోమాత అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాం

## మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం రావడంతో గాంధీ చౌరస్తాలో బిజెపి శ్రేణులు సంబురాలు

- బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో





**జమ్మికుంట మే 4 ( ప్రజావాణి):** జమ్మికుంట పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడాన్ని స్వాగతిస్తూ పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి స్వీట్.పంపిణీ చేశారు ఈసందర్భంగా కొలకాని రాజు ఆకుల రాజేందర్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ అస్సాం రాష్ట్రంలో మూడు సార్లు పుదుచ్చేరి లో రెండవ సారి అధికారాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకుని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తొలిసారిగా బిజెపి పార్టీ రెండు వందల సీట్లతో అధికారాన్ని దక్కించుకున్న సందర్భంగా ఐదు రాష్ట్రాల్లో బీజేపీ కి ఓటు వేసిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బంగ్లాదేశ్ రోహ్యింగాల దొంగ ఓట్లతో గెలిచిన మమతాబెనర్జీ స్థానిక ప్రజలను హిందు కుటుంబాల పై దాడులు చేస్తూ అభివృద్ధి కుంటుపడిందని మమతా బెనర్జీ పాలనతో విసిగిపోయిన ప్రజలు నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలనను నమ్మి బిజెపి కి పట్టం కట్టారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు ఈకార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి కైలాసకోటి గణేష్ ఆడువాల శ్రీధర్ రాజేష్ ఠాకుర్ నిరూపరాణి కేస స్వరూపగుర్రం పరుశురాం రాకేష్ ఠాకూర్ ఆకుల తిరుపతి పోచయ్య రాయబారపు సురేష్ కొండ్లే నగేష్ గంగాభవాని ఇటుకాల స్వరూప శ్రీవర్తి ప్రవీణ్ కనుమల్ల లక్ష్మి సులోచన యాంసాని సమ్మయ్య ఎదులాపురం అశోక్ పంజాల అనిల్ అప్పాల రవిందర్ పోడేటి అనిల్ వెంకట్రాజం ఉడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మరోసారి షార్ట్ సర్క్యూట్..

- వ్యవసాయ పొలాల వద్ద లూజు లైన్లను సరి చేయకుండా నిర్లక్ష్యం..
- బాధిత రైతులను పరామర్శించిన సర్పంచ్ కొంకట మౌనిక..



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి ):** వ్యవసాయ పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న లూజు లైన్లను సరిచేయాలని పలుమార్లు విన్నవించుకున్న విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మరోసారి షార్ట్ సర్క్యూట్ జరిగి పశుగ్రాసం,గడ్డి కట్టలు నష్టపోవడం జరిగిందని భాదిత రైతులు బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక ముందు సోమవారం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బొమ్మనపల్లి గ్రామానికి చెందిన ముత్యాల కొమురయ్య అనే రైతు వ్యవసాయ పొలంలో లూజ్ లైన్లతో గతంలో ప్రమాదం సంభవించి 500గడ్డి కట్టలు, గుడిసె,రెండు ఆవులు నష్టపోయామని ఆదుకోవాలని తాసిల్దార్ కు వినతిపత్రం ఇస్తే ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వలేదని రైతులు తెలిపారు.ప్రమాదం జరిగిన తీరును పరిశీలించిన అనంతరం సర్పంచ్ మౌనిక మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైనా లూజు లైన్లు ఉంటే ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకముందే వెంటనే సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకునేలా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి తీసుకెళ్తానని సర్పంచ్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేకొండ సర్పంచ్ అల్లేపు సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బదుకోలు దేవేందర్ రెడ్డి,ఏఈఓ అఖిల,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య,మడమడకల రాజిరెడ్డి,ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎండదెబ్బతో యువకుడి మృతి

- కుటుంబంలో తీవ్ర విషాదం





**మందమర్రి, (మన ప్రజావాణి) మే 4:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శాంతినగర్ గ్యారేజ్ లైన్‌కు చెందిన బండవరం ప్రశాంత్ (30) ఎండదెబ్బ తగలడంతో ఇంట్లోనే మృతి చెందాడు. మృతుడు ప్రశాంత్‌కు భార్యతో పాటు ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు. పిల్లలు చిన్నారులు కావడంతో ఈ ఘటన అందరినీ కలిచివేస్తోంది. మృతుడు మందమర్రి మండలం మామిడిగుడెం అంజనేయ స్వామి ఆలయ పూజారి గా కొనసాగుతున్నడు.మృతుని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ప్రశాంత్ ఆకస్మిక మృతి బంధువులు, స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇటీవల పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకోని పరిశీలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఆయుర్వేద వైద్యుడిని నియమించాలి..

- ఎంపీడీవో తహసిల్దార్‌కు మండల కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ వినతి.



**తిరుమలాయపాలెం, ప్రజావాణి, మే 4:** తిరుమలయపాలెం మండలం సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద వైద్య సేవలు నిలిచిపోవడంపై కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయుర్వేద వైద్యుడు బదిలీపై వెళ్లిన తర్వాత గత పది సంవత్సరాలుగా ఆ స్థానం ఖాళీగా ఉండటంతో సేవలు పూర్తిగా నిలిచిపోయినట్లు తెలిపారు.దీంతో సుమారు 20 గ్రామాలకు చెందిన ప్రజలు వైద్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చిన్న చిన్న అనారోగ్య సమస్యలకే దూర ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మండల నాయకులు మందడి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో సుబ్లేడు ప్రాథమిక ఆయుర్వేద ఆరోగ్య కేంద్రంలో వెంటనే వైద్యుడిని నియమించాలని కోరుతూ తిరుమలయపాలెం మండల తహసిల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో సిలార్ సాహెబ్‌లకు వినతి పత్రం అందజేశారు.ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

## అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

- రైతులకు నష్టం లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కలెక్టర్లు కృషి చేయాలి.
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ మంత్రులు..










**భద్రాద్రి జిల్లా బ్యూరో/మే 04 (మన ప్రజావాణి):** రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై హైదరాబాద్ నుండి పలువురు మంత్రులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పశుసంవర్ధక శాఖ,పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖల మంత్రి వాకాటి శ్రీహరి, ఐటీ, పరిశ్రమలు ఌ వాణిజ్యంశాఖల మంత్రి శ్రీధర్ బాబు, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖల మంత్రి అట్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడిచే పరిస్థితులు ఏర్పడుతున్నందున రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వర్ష సూచనలు ఉన్నప్పుడల్లా వెంటనే రైతులకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయి వరకు వ్యవసాయ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులను ముందుగానే హెచ్చరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా టార్పాలిన్లు, గిడ్డంగి సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వర్షం వచ్చే సూచనలు ఉన్నప్పుడు ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గింజను కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, చిట్టచివరి రైతు వరకూ న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అన్ని జిల్లాల్లో ముందస్తు చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని, ధాన్యం, మొక్కజొన్న సహా ప్రతి రైతు ఉత్పత్తిని కొనుగోలు చేసి చిట్టచివరి రైతుకు కూడా న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ మే నెల ధాన్యం కొనుగోలుకు అత్యంత కీలకమని, అధికారులందరూ సమన్వయం తో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం గా పూర్తి చేయాలని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల కలెక్టర్లు ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత బాధ్యతతో, సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో గత రెండు సీజన్లతో పోలిస్తే అధికంగా ధాన్యం ఉత్పత్తి నమోదైనందున, కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, ప్రతి అంశాన్ని నిరంతరం సమీక్షిస్తూ పరిస్థితిని అదుపులో ఉంచాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడే చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత ఇంచార్జి మంత్రులకు తెలియజేసి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం రవాణాలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా ముందస్తుగా చెయ్యాలని ఆదేశించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, టార్పాలిన్ల కొరత లేకుండా చూసుకోవాలని, రైస్ మిల్లర్లతో సమన్వయం పెంచాలని అన్నారు. అవసరమైన గోదాములు లేదా మార్కెట్ యార్డ్ షెడ్యూల్లో ధాన్యం భద్రపరచాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వరి, మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి స్థాయిలో నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 92 కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం చేరుకున్నదని, వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తైన 24 గంటల్లోపే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన రైతులకు వారం రోజుల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు విద్యాచందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్ లో బీజేపీ విజయం చారిత్రాత్మకం

- బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్





**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మే 4 సోమవారం:** సోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయాలు సాధించిన సందర్భంగా ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో బిజెపి మండల నాయకులు మరియు కార్యకర్తలతో స్విట్లు పంచి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ పచ్చిమ బెంగాల్ లో బీజేపీ విజయం చారిత్రాత్మకమని అన్నారు, అక్కడి ప్రజలు మార్పు కోరుకున్నారని, బెంగాల్ రాష్ట్ర బీజేపీ కార్యకర్తల సుధీర్గ పోరాటమే ఈ ఫలితమని, మమత హయాంలో అక్కడి తృణములు గుండాల నుంచి అక్కడి ప్రజలకు విముక్తి కలిగిన రోజు అని అన్నారు, దేశం కోసం, సనాతన ధర్మం కోసం మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పాలన పట్ల అక్కడి ప్రజలు బీజేపీ కి భారీ మెజారిటీ తో పట్టం కట్టారని,అక్కడి ప్రజలు స్వేచ్ఛను కోరుకున్నారని అన్నారు, దేశంలో నరేంద్ర మోదీ గారి,అమితాషా గారి బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ నాయకత్వన బీజేపీ రాజకీయాల్లో ఎదురులేని శక్తిగా, తిరుగులేని శక్తి గా రానున్న రోజుల్లో ముందుకు నడుస్తుందని అన్నారు, అంతేకాక, అస్సాం, పుదుచ్చేరీ రాష్ట్రలో మళ్ళీ అధికారంలోకి రావడం మన ప్రధాని పాలనకు నిదర్శనం అన్నారు, తెలంగాణా లో కూడా రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యం అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్,బీజేపీ జిల్లా నాయకులు మన్నే కృష్ణరావు, సీనియర్ నాయకులు కోటి హనుమంతరావు, భువనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం,మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల నాయకులు పుట్టా సత్యనారాయణ, గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్,పిట్టల సూరిబాబు,కందరబోయిన గోపి,ఎలిగేటి నర్సింహారావు,ఎలిగేటి వెంకటేష్,తంగేళ్ల సతీష్,అల్లు కృష్ణరావు జోగుపర్తినారాయణరావు,మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బండి కుమార్ కు దక్కిన అరుదైన గౌరవం

- నంది అవార్డు ప్రదానం చేసిన
- మొగిలి&ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డు దక్కింది. హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో మొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డును అందజేశారు. మాజీ కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, యిమ్మడి సిల్వర్ గ్రూపు చైర్మన్ యిమ్మడి రమేష్, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు వంశీ రామరాజు, హైదరాబాదు బుక్ పెయిర్ అధ్యక్షులు డాక్టర్ కవి యాకూబ్, హైదరాబాద్ ఇండియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ కుంభం రమేష్, డిప్యూటీ డైరెక్టర్, అనువాద శాఖ, జి.ఏ.డి సెక్రటేరియట్ హైదరాబాద్ వెలుగు నాగార్జున, ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు మల్లెం రమేష్, సంగీత సారధి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పుసులూరి శ్రీలత, నవ్వుల రాజు, ఉత్సవ కమిటీ కన్వీనర్ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రముఖ భక్తిగీతాల గాయకులు నాగసాయి చేతుల మీదుగా ఆయనకు ఈ నంది అవార్డును ప్రధానం చేశారు.

అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ నంది అవార్డు ప్రదానం చేసినందుకు మొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

గుర్తించిన సంస్థ
-మొగిలి ఎంటర్టైన్మెంట్స్

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాల నుండి వివిధ చానెళ్లు, పత్రికలకు అంకిత భావం నిస్వార్థంతో సేవలందించారు. సమాజ చైతన్యానికి, మానవత స్ఫూర్తికి జన శ్రేయస్సు కోసం సంచలనాత్మక కథనాలతో ఆయన తన వంతుగా కలిగించిన చైతన్యానికి, రగిలిం చిన స్ఫూర్తి తో విశేషకృషి చేశాడన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఇంతకాలం తను చేసిన సేవలకు స్పందించి తమ సంస్థ ఈ సత్కారం చేసిందన్నారు.ఇది ఒక పాత్రికేయుడిగా ఆయనకు దక్కిన అరుదైన గౌరవమన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేతలు కమతం రామకృష్ణ, కోప్పేర ఉపేందర్, రాష్ట్ర ముదిరాజ్ సేవా సంఘం చైర్మన్ కాశబోయిన అనంతరాములు,అధికారులు,జర్నలిస్ట్ మిత్రులు,ప్రజా సంఘాలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఖమ్మం జిల్లా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అక్రమాల పై విచారణ చేపట్టాలి

**● జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం జిల్లాలో 2026-28 సంవత్సరం మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల నియామకం, అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, దీనిపై సమగ్ర విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపకులు మామిడి సోమయ్య, ఖమ్మం యూనియన్ నాయకులను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నగేష్ ల నేతృత్వంలో ప్రతినిధి బృందం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో, ఖమ్మం జిల్లాలో కమిటీ నియామకం, దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత లోపించిందని, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, ముఖ్యంగా, ఖమ్మం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల నియామకంలో అన్ని జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించకుండా, ఒకే యూనియన్ కు చెందిన పలువురికి ప్రాధాన్యత ఇచ్చినట్లు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, కమిటీ నియామకం ప్రక్రియపై ముందస్తుగా ఎలాంటి అధికారిక నోటీసు లేదా సమాచారం ఇవ్వకుండానే గోప్యంగా నిర్వహించినట్లు జర్నలిస్టు వర్గాల్లో అనుమానాలు నెలకొన్నాయని, వారు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఆన్లైన్ లో దాఖలు చేయబడిన దరఖాస్తుల పరిశీలనలో అనర్హమైన దరఖాస్తులకు కూడా ఆమోదం తెలిపినట్లు సమాచారం అందుతోందని, ప్రభుత్వ జీవో నెం. 252 ప్రకారం నిర్దేశించిన ప్రమాణాలు, పత్రికల ప్రామాణికత, సర్క్యులేషన్ ఆధారాలు, సంస్థ అనుమతులు, నియామక పత్రాలు, అనుభవ ధృవీకరణ పత్రాలు, పే స్లిప్పులు వంటి ముఖ్యమైన పత్రాలను సమగ్రంగా పరిశీలించకుండానే అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోందని, వాటిని బహిర్గతం చేస్తూ చర్యలు చేపట్టాలని కోరారు. వెరిఫికేషన్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించకుండా తూతూ మంత్రంగా పూర్తి చేసినట్లు, మీడియా రంగంపై సరైన అవగాహన, ఫీల్డ్ అనుభవం లేని వారిని కూడా అర్హులుగా పరిగణించినట్లు అభ్యంతరాలు ఉన్నాయని, ఈ పరిణామాల వల్ల నిజంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందనివారు ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల పై అంశాలపై సమగ్ర విచారణ జరిపించి, నిబంధనలకు విరుద్ధంగా ఆమోదించబడిన దరఖాస్తులను పునఃపరిశీలించి, అర్హులైన, నిజమైన మీడియా ప్రతినిధులకు మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా, భవిష్యత్తులో మీడియా అక్రిడిటెషన్ కమిటీలో అన్ని సంఘాలకు తగిన ప్రాధాన్యత చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి, మీడియా అక్రిడిటేషన్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, సమాన అవకాశాలు పాటించబడేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843), అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ మరియు మామిడాల కిరణ్, టీబీజేఎ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఎ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, రమ్య, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల పిల్లలకు వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

**● ఘనంగా ప్రారంభించిన ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ**



**మందమర్రి, (మన ప్రజావాణి) మే 4:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వేసవి క్రీడా శిబిరాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకే సంస్థ ఈ 25 రోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. నిపుణులైన కోచ్‌లతో శిక్షణ ఇప్పించి, క్రీడాకారుల శారీరక దృఢత్వానికి సంస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఏరియా వ్యాప్తంగా శిక్షణ కేంద్రాల వివరాలు: ఈ వేసవి శిబిరంలో భాగంగా వివిధ మైదానాల్లో కింది విధంగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడల్లో 45 మంది విద్యార్థులు. రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం లో బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో 45 మంది విద్యార్థులు. సోమగూడెం భరత్ కాలనీ గ్రౌండ్ లో ఫుట్‌బాల్, వాలీబాల్ క్రీడల్లో 45 మంది విద్యార్థులు. బెల్లంపల్లి ఏ.ఎం.సి--02 గ్రౌండ్ లో ఫుట్‌బాల్ శిక్షణలో 25 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ శిబిరం మొత్తం 25 రోజుల పాటు 160 మంది విద్యార్థులకు శిక్షణ కొనసాగుతుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ప్రసాద్, ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, డబ్ల్యూ పి ఎస్ అండ్ జిఎ చీఫ్ కోఆర్డినేటర్, డి.జీ.ఎం (పర్సనల్) సి. హెచ్. అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు క్రీడాకారులు పాల్గొన్నారు. కార్మికుల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో కూడిన శిక్షణ పొందాలని అధికారులు సూచించారు.

# మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- **ధాన్యం కొనుగోలు 126 తిరస్కరణ, మిల్లర్లు, తరగు అంశాలు పరిష్కారం చేయాలి**
- **రైతు సంఘాల సంయుక్త ప్రదర్శన కలెక్టర్ కి వినతి**
- **సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి మరోవైపు వాతావరణ మార్పులు మూలం గా అకాల వర్షాలకు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్న రైతులు సమస్యలు పై సోమవారం రైతు సంఘాలు జిల్లా పరిషత్ నుంచి నూతన కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి నూతన కలెక్టర్ దివాకర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాట్టి రమేష్ అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్, బిఆర్ ఎస్ రైతు విభాగం జిల్లా నాయకులు బంకా మల్లయ్య ఖమ్మం జిల్లా లో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదురు కుంటున్న సమస్యలు ను వివరించారు. ఖమ్మం జిల్లా లో రబీ సీజన్లో సుమారు రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న, రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు అయింది అని పంట దిగుబడి ఆశాజనకంగా ఉంది అని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఆలస్యం అవడం, కనీస సౌకర్యాలు కల్పించకపోవడం , గన్ని సంచులు లారీలు అవసరమైన మేరకు సరఫరా లేకపోవడం , దిగుమతి ఆలస్యం పేరుతో అదనపు వసూలు , కొన్ని కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది చేతివాటం వలన రైతులు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారు అని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు ఉండి మార్క్ ఫెడ్ జాబితాలో రైతుల పేర్లు కన్పించడం లేదని, కౌలు రైతులకు ఆన్లైన్ చేయకపోవడం వల్ల మొక్కజొన్న కొనుగోలు తీవ్ర జాప్యం జరుగుతుంది అని వివరించారు. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలంటే ఖమ్మం వ్యవసాయ మార్కెట్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లో, వైరా వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి చేయాలి అని సూచించారు, రైతులు తమ ట్రాక్టర్ల ద్వారా దిగుమతి సెంటర్స్ కి మొక్కజొన్న బస్తాలు తరలింపు కి అవకాశం ఇవ్వాలి అని కోరారు. శనివారం , ఆదివారం కురిసిన వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని కొనుగోలు కేంద్రాల్లో రైతుల పంట ఉత్పత్తులు అకాల వర్షాలకు తడవకుండా పట్టాలు అవసరమైన మేరకు సరఫరా చేయాలి అని కోరారు, లారీలు దిగుమతి ఆలస్యం పేరుతో రైతులపై క్వింటాళ్ల కు వంద రూపాయలు భారం పడుతుందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ మార్కెట్లో దిగుమతి అవకాశం ఇవ్వడం ద్వారా రైతులు తమ స్వంత ట్రాక్టర్ల ద్వారా బస్తాలు తరలింపు కు అవకాశం ఇవ్వాలి అని సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 126 తిరస్కరణ మిల్లర్లు తరగు అంశాలు పరిష్కారం చేయాలి అని కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ రైతు ప్రతినిధులు లేవనెతిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను పూర్తిగా ఆలకించి ఈ రోజు నుండి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి కి అవకాశం ఇస్తున్నాం అని, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లో కూడా దిగుమతి చేస్తామని , వరి ధాన్యం కొనుగోలు కూడా వేగవంతం చేస్తామని, ట్రాక్టర్ల ద్వారా బస్తాలు తరలింపు అవకాశం పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు, ఆవుల వెంకటేశ్వర్లు ,ఎస్ కె మీరా దుగ్గి కృష్ణ, తాళ్ళపల్లి కృష్ణ ప్రతాపనేని వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి పుచ్చాకాయల సుధాకర్, కొమ్మగంటి నాగేశ్వరరావు, ఎస్ కె ఖాసిం, పాశం అప్పారావు, కుసుపూడి మధు, గుర్రం కృష్ణయ్య, గద్దల పెట్టయ్య, మెకపోతుల శ్రీనివాసరావు , లక్ష్మణ్, చెరుకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పోలవరం నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లిన వెంటనే ఉపాధి పనులు కల్పించాలి





**ప్రజావాణి ప్రతినిధి పోలవరం మండలం మే 4.:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూటు రు గ్రామపంచాయతీ. ముల్లూరు గ్రామం ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ తో సంబంధం లేకుండా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించే దాంట్లో వయసుతో సంబంధం లేకుండా కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి. నిర్వాసితుల అవుతున్న ప్రతి కుటుంబంలో చదువుకున్న వారికి ఉద్యోగం ప్రభుత్వం ఇవ్వాలి అమరావతి రాజధాని రైతులకు ఇస్తున్న పెన్షన్లు, పోలవరం ముంపు నిర్వాసితులకు వయసుతో సంబంధం లేకుండా పెన్షన్లు ఇవ్వాలి. సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్యలు డిమాండ్. ముల్లూరు గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లిన తర్వాత కూడా ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి పనులు కల్పించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో సంబంధం లేకుండా ఉపాధి చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కొన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు అయింది, వారికి ఇచ్చిన డబ్బులు ఇప్పటికే ఆరోగ్య సమస్యలు నిమిత్తం ఇతర ఇతర రూపాల్లో ఖర్చు అయ్యాయని అన్నారు, ఇప్పటికీ పునరావాస కాలనీకి వెళ్లిన నిర్వాసితులు ఉపాధి పనులు లేక బిక్కుబిక్కు మంటూ జీవనం గడుపుతున్నారు అటువంటి వారిని గుర్తించి వారికి ఉపాధి సౌకర్యాలు కల్పించాలి అని కోరారు. రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు జీవనాడి అనే ప్రభుత్వం పోలవరం నిర్వాసితులను అన్యాయం చేస్తూ రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు మాత్రం అన్ని వసతులు కల్పించడం ఇది ఎంతవరకు న్యాయమని, వారు అన్నారు. నిర్వాసితులైనప్పుడు మేము నిర్వాసితులము కామా, వారికి ఒకలాగా...! మాకు ఒకలాగా...! ప్యాకేజీలు ప్రకటించడం సమంజసం కాదని దుయ్యబట్టారు. రాజధాని రైతులకు ప్యాకేజీ ఇచ్చినట్టే, పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్న నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వాలి లేనిచో నిర్వాసితులతో కలిసి పోరాటం చేస్తాశీ. అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పునరావాస కాలనీ కి వెళ్లిన నిర్వాసితులకు ఉపాధి పనులు కల్పించాలని అలాగే పోలవరం ప్రాజెక్టు ముంపులో నిర్వాసితులవుతున్న ప్రతి కుటుంబంలో చదువుకున్న వారికి ఉద్యోగం కల్పించాలి, అమరావతి రాజధాని రైతుల తరహా ప్రతి నిర్వాసిత కుటుంబంలో ఒకరికి పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శీలం. పిచ్చయ్య, సోడే. నాగేశ్వరరావు, శీలం. ప్రసాద్, కట్టం. ప్రభాకర్ రావు, బొడ్డు. పుల్లారావు, బొడ్డు పుల్లారావు, శీలం. రాములమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు...

# పైరవీలకు చెక్... ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు పారదర్శకంగా మంజూరు



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని, అవినీతి అక్రమాలకు చోటు లేకుండా బిల్లులు విడుదల చేస్తున్నామని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పులి లత--దేవేందర్ దంపతుల ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి చైర్మన్ తిరుపతి రెడ్డి, సర్పంచ్ కొంకట మౌనిక హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లను పొందిన లబ్ధిదారులు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేసుకుని ప్రభుత్వం అందించే రూ. 5 లక్షల ప్రోత్సాహకాన్ని పొందాలని సూచించారు. రెండవ విడతలో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తామని, ఎవరూ నిరాశ చెందవద్దని భరోసా ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. తమ సొంత ఇంటి కల ఎన్నో ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక చక్రధారి, రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్, డీసీసీ ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, డీసీసీ కార్యదర్శులు బదుకోలు దేవేందర్ రెడ్డి, సాంబారి బాబు, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యుడు అందే సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య, మడమడకల రాజిరెడ్డి, మిట్టపల్లి ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరగిరిలో వైభవంగా శకటోత్సవం...

**● గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయం**



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం శకటోత్సవం (బండ్లు తిరుగుట) కార్యక్రమాన్ని ఆలయ ధర్మ కర్తల కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య, గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి, ఆలయ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ శకటోత్సవంలో రైతులు తమ ఎడ్లబండ్లు, వాహనాలను పూలమాలలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి గుడి చుట్టూ ప్రదక్షిణగా తిప్పారు. చిన్నా--పెద్దా తేడా లేకుండా పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "వెంకటరమణా గోవిందా... గోవిందా..." అంటూ ఆలయం పరిసరాలు భక్తి నినాదాలతో మార్మోగాయి. బ్రహ్మోత్సవాలలో స్వామివారి కళ్యాణం, శకటోత్సవం కార్యక్రమాలు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ఆలయ అధికారులు తెలిపారు. ఈనెల 5వ తేదీ మంగళవారం తెల్లవారుజామున 4 గంటల నుంచి స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వెల్లడించారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో భక్తులు ముందుగానే వచ్చి దర్శనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఆలయ చైర్మన్ చోల్లేటి శంకరయ్య, గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి, ధర్మకర్తలు జీల సంపత్ యాదవ్, ఎనగందుల శారద లక్ష్మణ్, శేషు నరసింహాచార్యులు, వార్డు సభ్యుడు శ్రీమూర్తి శ్రీనివాస్, రామోజీ కృష్ణమాచారి, గందె సంతోష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రవీందర్ రెడ్డి, పద్మ, బద్దం మల్లారెడ్డి, నిజానం శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్బంధంగా మొక్కజొన్న ట్రాన్స్పోర్ట్ కు లారీలు

**● ఫలించిన కలెక్టర్ దివాకర టిఎస్ స్పెషల్ డ్రైవ్**




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** మొక్కజొన్న , ధాన్యం రైతాంగం లారీలు రాక కాలాల్లో పడుతున్న అవస్థలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ దివాకర చేపట్టిన స్పెషల్ డ్రైవ్ ఫలిస్తుంది. గత రాత్రి జిల్లాలో అగ్నిప్రమాదాలతో పాటు, గాలిదుమ్మ, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాల వలన రైతాంగం భారీగా ఆర్థికంగా నష్టపొయ్యారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ సోమవారం ఆర్టీవో బ్రేక్ ఇన్స్పెక్టర్, ఆర్డీవో లారీలను రోడ్లపై పంపి సి బుక్ లను తీసుకొని లారీలను రైతుల కల్లాలోకి పంపిస్తున్నారు. రైతులు టిక్కీలకు ఎలాంటి అదనపు పైకం చెల్లించకుండానే ఎగుమతి కి పక్కా ప్రణాళిక ఏర్పాట్లు చేశారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ట్రాక్టర్, హమాలి చార్జీలపై పిపిసి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చింతకాని మండలానికి సంబంధించిన మొక్కజొన్నలను ఖమ్మం మార్కెట్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. గతంలో బ్లాక్ లిస్టులో పెట్టిన భద్రం కి చింతకాని మండలం ట్రాన్స్పోర్ట్ ఎలా ఇచ్చారో...? అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయిందని పలువురు రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. 4రోజుల్లో కల్లాల్లో మొక్కజొన్నలను ఎగుమతి పూర్తి చేయనున్నారు.

# కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మన ప్రజావాణి చొప్పదండి నియోజకవర్గం మే 4:** కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి నాయకుడు ప్రణయ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఈ రోజు పరమర్శించారు. ఆరోగ్య విషయాలు ఆరాధిసి తెలుసుకుని కుటుంబానికి భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం కొరకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు పిల్లల చదువు కొరకు కూడా సహాయం చేస్తానని పై చదువులకు ఇబ్బంది కలగకుండా మంచి విద్య అందేలా చూస్తా అని తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ధైర్యాన్ని ఇచ్చారు. వీరి వెంట సుంకే దీక్షిత్ రామ్. కొడిమ్యాల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కృష్ణారావు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ .పెద్ది మహేష్. మాజీ సర్పంచ్ తిరుపతి .నరసింహులపల్లి ఉపసర్పంచ్ జిల్లాల నరేష్ .అంజని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కన్వీనర్ డా. బాసిరెడ్డి లక్ష్మమ్మ.

**చిలుకూరు మే 04:( ప్రజావాణి):**మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ డా. బాసిరెడ్డి లక్ష్మమ్మ, సోమవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు,గత విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్‌లో మొత్తం ఉత్తీర్ణత శాతం 94.7% నమోదైందని తెలిపారు. విద్యార్థులు 470కు గాను 468 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం, ద్వితీయ సంవత్సరంలో 1000కు గాను 989 మార్కులు సాధించారన్నారు. అలాగే 950కి పైగా మార్కులు 47 మంది విద్యార్థులు సాధించారన్నారు. జిల్లాలోని ఎంజేపీ గురుకుల విద్యా సంస్థలో 2026-2027 విద్యా సంవత్సరానికి 9 గురుకుల జూనియర్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు, వీటిలో 5 బాలుర కళాశాలలు, 4 బాలికల కళాశాలల్లో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎం ఎల్ టి,కోర్సులు ఉన్నాయని, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీ వరకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.10వ తరగతి ఉత్తీర్ణులైన వారు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు,

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర



**చెన్నారావుపేట మే 04 (ప్రజావాణి)** మండల కేంద్రములోని తోపనగడ్డ తండాలో హనుమాన్ భక్తులు శోభాయాత్రను, నగర సంకీర్తనను అత్యంత వైభవంగా నిర్వహించారు. హనుమాన్ దీక్షా ధారణలో ఉన్న భక్తులు తండా పురవీధుల గుండా జై శ్రీరామ్, జై హనుమాన్ స్మరణలతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపారు. మంగళవాయిద్యాలు, భజన కీర్తనల మధ్య సాగిన ఈ శోభాయాత్రలో సుమారు 40 మంది హనుమాన్ స్వాములు పాల్గొన్నారు. భక్తులు కాషాయ జెండాలు ధరించి, నగర సంకీర్తన చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు. గ్రామంలోని ప్రధాన వీధులన్నీ హనుమాన్ నామస్మరణతో మారుమోగాయి.?ఈ కార్యక్రమంలో గురుస్వామి జయరాం,?రమేష్, బాలు, ఈర్య, రాములు,ప్రసాద్, సాగర్, వీరస్వామి,?పవన్, బి. పవన్,భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుపై స్పష్టత ఇవ్వాలి:



- కొంకటి లింగమూర్తి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 04**దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియపై స్పష్టమైన విధానం లేకుండా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని లింగమూర్తి డిమాండ్ చేశారు.ఒక ప్రత్యేక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, డీలిమిటేషన్ ప్రక్రియను నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీ ఉంటుందని, ఆ కమిటీ నిర్ణయాల ఆధారంగా లోక్‌సభ స్థానాల సంఖ్యలో మార్పులు చోటుచేసుకుంటాయని తెలిపారు. అయితే ఈ ప్రక్రియలో దేశవ్యాప్తంగా జనాభా ఆధారంగా స్థానాల పెంపు జరగడం వల్ల ప్రాంతీయ అసమానతలు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ విధానాలను కచ్చితంగా అమలు చేయడం వల్ల జనాభా వృద్ధి నియంత్రణలో ఉందని, అయితే దక్షిణాది రాష్ట్రాలు కూడా కుటుంబ నియంత్రణలో ముందుండడం వల్ల జనాభా వృద్ధి తక్కువగానే ఉందని అన్నారు. అయినప్పటికీ, గత గణాంకాలు మరియు భవిష్యత్ డీలిమిటేషన్ విధానాలపై స్పష్టత లేకపోవడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.జనాభా ప్రాతిపదికన ఎంపీ స్థానాలను పెంచితే కొన్ని రాష్ట్రాలకు లాభం, మరికొన్ని రాష్ట్రాలకు నష్టం కలిగే అవకాశం ఉందని, ఇది సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలిగించే అంశమని తెలిపారు.ఈ నేపథ్యంలో, ఎలాంటి పూర్తి స్థాయి చర్చలు లేకుండా, స్పష్టమైన విధానం ప్రకటించకుండా కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు ప్రయత్నించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఇటువంటి కీలకమైన అంశాలపై పారదర్శకత అవసరమని సూచించారు.కేంద్ర ప్రభుత్వం నిజంగా మహిళా సాధికారతకు కట్టుబడి ఉంటే, మహిళా రిజర్వేషన్ బిల్లును జనగణన (సెన్సస్) మరియు డీలిమిటేషన్ ప్రక్రియలతో అనుసంధానం చేయకుండా వెంటనే అమలు చేయాలని లింగమూర్తి కోరారు. సెన్సస్ పూర్తి అయ్యే వరకు వేచి చూడకుండా మహిళలకు తక్షణ ప్రాతినిధ్యం కల్పించడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వచ్చి, దేశ ప్రజలలో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, మహిళా రిజర్వేషన్‌ను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని లింగమూర్తి విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**మన సమగ్ర ప్రజావాణి మే 04సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ సమగ్ర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అకాల వర్షాల ప్రభావం నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు అంశంపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతుల ఖాతాల్లో సకాలంలో చెల్లింపులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అనంతరం సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శించి పరిస్థితులను సమీక్షిస్తూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపీఎంఎస్ (ఆన్లైన్ ప్రొకర్మెంట్ మానేజ్మెంట్ సిస్టమ్ )లో నమోదు చేసి, వారికి సకాలంలో చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించి, ధాన్యం రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సరైన ప్రణాళికతో కొనుగోలు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, డి.ఆర్.డి.ఓ, డి.సి.ఓ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలి

- మే 6న హన్మకొండలో భారీ బహిరంగ సభ
- ముఖ్య అతిథిగా కేటీఆర్ రాక
- పోస్టర్‌ను ఆవిష్కరించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న





**చెన్నారావుపేట మే 4 (ప్రజావాణి) :**హన్మకొండలోని హంటర్ రోడ్డులో మే 6వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సును రైతులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సదస్సు గోడ పత్రిక పోస్టర్ ను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా బాల్నే వెంకన్న మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై గళమెత్తేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మే 6న ఉదయం 7:30 గంటలకే మండలంలోని ప్రతి గ్రామం నుండి రైతులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. చలో వరంగల్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఈ సదస్సు ద్వారా రైతుల గొంతుకను వినిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, మేడబోయిన కుమార్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ రఫీ, మాజీ ఎంపిటిసి మొగిలి కేశవరెడ్డి,మండల కోశాధికారి గుర్రం రవి,ములుక సాంబయ్య, చిలువేరు చిరంజీవి, మూడు రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, రాజేందర్, చిలువేరు నాగేష్, అనుముల అశోక్, బాణాపురం రాజు, ఇందూరి నర్సిరెడ్డి, అల్లంనేని వాసు, గ్రామ పార్టీ అధ్యక్షులు మొర్రి కట్టయ్య, బాబూరావు, మంద చిన్ను తదితర పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు విస్తృతంగా నిర్వహించాలి:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- మే 2 నుంచి 23 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం
- యువత, వైద్యులు ముందుకు వచ్చి సభ్యత్వం పొందాలి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 04పెద్దపల్లి, మే-04:**జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని గణనీయంగా పెంచాలని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో రెడ్ క్రాస్ సంస్థ చేపట్టిన రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, వరద సహాయక కార్యక్రమాలను అధికారులు వివరించినట్లు చెప్పారు."మానవ సేవే మాధవ సేవ" అన్న భావనతో రెడ్ క్రాస్ చేపడుతున్న సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో రెడ్ క్రాస్ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి మే 2, 2026 నుంచి మే 23, 2026 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు పెద్దపల్లి ఇండియన్ రెడ్ క్రాస్ కార్యాలయంలో నమోదు కొనసాగుతుందని చెప్పారు.సభ్యత్వం ద్వారా సేకరించిన నిధులు రక్తదానం, వైద్య సహాయం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, అనాథలు మరియు నిరుపేదలకు సేవలందించడానికి వినియోగించబడతాయని వివరించారు.మెడికల్ కాలేజీ వైద్యులు, ప్రైవేట్ డాక్టర్లు పెద్ద ఎత్తున సభ్యత్వం పొందాలని, డిగ్రీ మరియు ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు ముందుకు వచ్చి సభ్యత్వం పొందాలని, యువత సామాజిక సేవలో ముందుండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.సభ్యత్వం వ్యక్తిగత, జీవితకాల (లైఫ్), సంస్థలు/సంఘాల ద్వారా గ్రూప్ సభ్యత్వాల రూపంలో పొందవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి చైర్మన్ రాజ్‌గోపాల్, వైస్ చైర్మన్ ఒ అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్, ఈసీ సభ్యులు మూర్తి, అంజన్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంతోషంగా ఉంటేనే అందరూ సంతోషంగా ఉంటారు:

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల మార్పిడి అవసరం
- ఆయిల్ పామ్, వాణిజ్య పంటలపై రైతులు దృష్టి సారించాలి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే-04:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "రైతు వారం" కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో సోమవారం రైతు వేదిక స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు ఎప్పటికీ ఒకే పంటపై ఆధారపడకుండా మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్, పప్పు దినుసులు, ఇతర వాణిజ్య పంటలపై దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.రైతుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, "రైతు సంతోషంగా ఉంటేనే సమాజం మొత్తం సంతోషంగా ఉంటుంది" అని అన్నారు.

"మీ విజ్జన్న భరోసా" పథకం ద్వారా రైతులకు అండ

రైతు భరోసా, రైతు భీమా పథకాల మాదిరిగానే, పెద్దపల్లి నియోజకవర్గంలో "మీ విజ్జన్న భరోసా" పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకం ద్వారా వడ్ల కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు లేకుండా రైతులకు న్యాయం జరుగుతోందన్నారు.రైస్ మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కటింగ్‌లు లేకుండా వడ్ల కొనుగోలు జరుగుతున్న ఏకైక నియోజకవర్గం పెద్దపల్లేనని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

గతంలో రైతులకు అన్యాయం జరిగిందని విమర్శ

గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పాలనలో "కటింగ్" పేరుతో రైతులను దోపిడీ చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఆ సమయంలో కూడా తాను రైతుల పక్షాన నిలబడి పోరాడినట్లు గుర్తు చేశారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకునే సమయంలో వారిని మోసం చేయడం అన్యాయమని ప్రశ్నించారు. తాను ఎప్పటికీ రైతు పక్షపాతినని, రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రభుత్వ అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# "యూరియా అధిక వినియోగం తగ్గించాలి, భూసారాన్ని కాపాడుకోవాలి"

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మే 04 (మన ప్రజావాణి):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చుంచుపల్లి మండలంలోని ప్రశాంత్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమాల తొలి రోజు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. రైతులు అధిక మోతాదులో యూరియా వినియోగం చేయడం వల్ల భూసారం దెబ్బతిని భూమి ఉత్పాదకత తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల యూరియా వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు.భూమి ఆరోగ్యాన్ని కాపాడేందుకు పంట మార్పిడి పద్ధతులను తప్పనిసరిగా అనుసరించాలని, ఒకే పంటను వరుసగా సాగు చేయడం వల్ల భూసారం క్షీణిస్తుందని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సాంకేతిక సూచనలు రైతులు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూమి ఆరోగ్య సంరక్షణ, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు చేయించిన రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేసి, వాటి వినియోగం, ప్రయోజనాలను వివరించారు. పంటల వారీగా ఎరువులను సరైన మోతాదులో, సరైన సమయంలో వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. పంటలకు అవసరమైన పోషకాలు (మ్యాక్రో, మైక్రో న్యూట్రియెంట్స్) గురించి రైతులకు అవగాహన కల్పించారు. సహజ వ్యవసాయం విధానాలు, వాటి ప్రయోజనాలపై వివరాలు అందించారు. రాబోయే వానాకాలం సీజన్‌కు అనుగుణంగా సన్న రకాల వరి వంగడాలు, వాటి సాగు పద్ధతులపై కూడా రైతులకు మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా "రైతు ముంగిటకు శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, శాస్త్రవేత్తలు గ్రామ స్థాయిలో రైతులకు నేరుగా చేరుకుని ఎరువుల యాజమాన్యం, యూరియా వినియోగం తగ్గింపు, భూసార పరీక్షల ప్రాముఖ్యత, పంట మార్పిడి విధానాలు, లాభదాయక పంటల సాగుపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ, జిల్లాలోని 67 రైతు వేదికల్లో మే 4వ తేదీ నుండి మే 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం మరియు వానాకాలం పంటల ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని వివరించారు.ఈ రైతు వారోత్సవాల ద్వారా రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడంతో పాటు రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, స్థానిక సర్పంచ్, జెడి హార్టికల్చర్, జిల్లా హార్టికల్చర్ అధికారి కిషోర్ , కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, శాస్త్రవేత్తలు, కొత్తగూడెం ఏడిఏ, చుంచుపల్లి మండల వ్యవసాయ అధికారి, ఏఈఓలు, అనుబంధ శాఖల అధికారులు, సాయిల్ శాంపిల్స్ వాలంటీర్లు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వన్డే ప్రపంచకప్ టీమ్ నుంచి పంత్ ఔట్!



ఈ ఏడాది ప్రారంభంలో టీమ్ఇండియా చివరిసారిగా న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడింది. ఆ సిరీస్‌లో రిషబ్ పంత్‌ను జట్టులోకి తీసుకున్నారు. కానీ పక్కటెముకల గాయం కారణంగా సిరీస్ ప్రారంభానికి ముందే అతను వైదొలగాల్సి వచ్చింది. అయితే ప్రస్తుతం వన్డే జట్టు నుంచి రిషబ్ పంత్ తన స్థానాన్ని కోల్పోయే పరిస్థితి కనిపిస్తోంది. అతని స్థానంలో సంజూ శాంసన్ లేదా ధ్రువ్ జురెల్‌ను వికెట్ కీపర్‌గా పరిశీలించే అవకాశం ఉంది. ప్రస్తుతం జరుగుతోన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో పంత్ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న క్రమంలో సంజూ శాంసన్ బ్యాటర్‌గా వికెట్ కీపర్‌గా రాణిస్తున్నాడు. ఇదే సీజన్‌లో రెండు సార్లు సెంచరీలు చేసిన శాంసన్.. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ధోనీ తర్వాత ప్రధాన కీపర్‌గా తన స్థానాన్ని పదిల పరుచుకున్నాడు. భారత్ చివరిసారిగా జనవరిలో న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడింది. ఆ సిరీస్‌లో పంత్‌ను జట్టులోకి తీసుకున్నారు, కానీ పక్కటెముకల గాయం కారణంగా సిరీస్ ప్రారంభానికి ముందే అతను వైదొలగాల్సి వచ్చింది, అతని స్థానంలో జూరెల్‌ను ఎంపిక చేశారు. పంత్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ పంత్ ఇప్పుడు మరోసారి ఎంట్రీ ఇచ్చింది. అయితే, అతను ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 145.79 స్ట్రైక్ రేట్‌తో కేవలం 189 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇప్పటి వరకు ఒక్క హాఫ్ సెంచరీ కూడా నమోదు కాకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున శాంసన్ ప్రదర్శనలతో సెలెక్టర్లను ఆకట్టుకున్నాడు. అతను ఎనిమిది మ్యాచ్‌లలో రెండు సెంచరీలతో సహా 304 పరుగులు చేశాడు. టీ20 ప్రపంచ కప్‌లో భారత్ విజయం సాధించడంతో అతని అద్భుతమైన ఫామ్ కొనసాగింది. ఇటీవలే జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో అతను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా ఎంపికయ్యాడు. మరోవైపు రిషబ్ పంత్ తన చివరి వన్డేను ఆగస్టు 2024లో ఆడాడు. అతను ఈ ఫార్మాట్‌లో 27 ఇన్నింగ్స్‌లలో 33.50 సగటుతో 871 పరుగులు రాబట్టాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. శాంసన్ 16 వన్డేలు ఆడి, ఒక సెంచరీ, ఆరు హాఫ్ సెంచరీలతో సహా 56.66 అద్భుతమైన సగటుతో 510 పరుగులు సాధించాడు. అతను ఆడిన చివరి వన్డే డిసెంబర్ 2023లో దక్షిణాఫ్రికా పర్యటనలో జరిగింది. అక్కడ అతను 78 పరుగుల విజయంతో పాటు 114 బంతుల్లో 108 పరుగులు చేశాడు.

## టీ-20 వరల్డ్ కప్ జట్టుకు శ్రీచరణి ఎంపిక



యువ క్రికెటర్ శ్రీచరణి టీ-20 వరల్డ్ కప్ జట్టుకు ఎంపికైంది. ఈ ఏడాది జూన్ 12 నుంచి ఇంగ్లండ్‌లో మహిళల టీ-20 ప్రపంచకప్ జరగనుంది. కడప జిల్లా వీఎన్‌పల్లె మండలం ఎర్రమల్లపల్లె గ్రామానికి చెందిన శ్రీచరణి గతేడాది ఉమెన్స్ వరల్డ్‌కప్‌లో భారత మహిళా జట్టు తరఫున అన్ని మ్యాచ్‌ల్లో ప్రతిభ కనబరచింది. కీలక సమయాల్లో ప్రత్యర్థుల వికెట్లు కూల్చడంతో పాటు పరుగులివ్వకుండా కట్టడి చేసి కోట్లాది అభిమానులను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఉమెన్స్ టీ-20 వరల్డ్ కప్‌కు జట్టులో మళ్లీ చోటు దక్కించుకోవడంపై జిల్లా క్రికెట్ అసోసియేషన్‌తో పాటు జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారత జట్టులో స్థానం దక్కించుకోవడం చాలా మంది కలగా భావిస్తుంటారు. అలాంటిది ఏకంగా ప్రపంచకప్ బరిలో దిగే అవకాశం వస్తే ఎలా ఉంటుందో కదూ! అందులోనూ అరంగేట్రం చేసిన కొన్ని నెలలకే ఈ అవకాశాన్ని దక్కించుకుంది తెలుగమ్మాయి నల్లపురెడ్డి శ్రీచరణి. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకున్న ఈ స్పిన్నర్ భారత మహిళా జట్టు తొలిసారిగా వరల్డ్ కప్ గెలవడంలో కీలకపాత్ర పోషించింది. కడపకు చెందిన 21 ఏళ్ల శ్రీచరణి మొదట బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో క్రీడాకారిణి. క్రికెట్ ఆటకు ఉన్న క్రేజ్ కాస్తా ఆమెను ఇటు వైపు ఆకర్షించింది. ఫాస్ట్ బౌలర్‌గా కెరీర్ ఆరంభించిన శ్రీచరణి అందులో సఫలం కాకపోవడంతో స్పిన్నర్‌గా తనను తాను తీర్చిదిద్దుకుంది. దేశవాళీ పోటీల్లో బంతిని గిరగిరా తిప్పుతూ స్థిరంగా రాణించింది. ఈ నేపథ్యంలో గతేడాది మహిళా ఐపీఎల్‌లో దిల్లీ క్యాపిటల్స్ శ్రీచరణికి రూ.55 లక్షలు పెట్టి దక్కించుకుంది. ఈ ఏడాది మార్చిలో సీనియర్ మహిళల టోర్నీలో భారత్-బి జట్టు తరఫున ఆడినప్పటికీ జాతీయ జట్టుకు ఆడే అవకాశం త్వరగా దక్కడం తన ప్రతిభకు నిదర్శనం అని చెప్పుకోవచ్చు. లెఫ్ట్ ఆర్మ్ బౌలర్ కావడం, ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ రాణిస్తుండడంతో భారత్ సీనియర్ జట్టు నుంచి ఆహ్వానం అందుకుని శ్రీలంకపై అరంగేట్రం చేసింది. ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవడం మామూలు విషయం కాదని సీనియర్లు చెప్తుంటారు. ఎంతో మంది సీనియర్లు, కొత్త ప్లేయర్లు రేసులో ఉండడంతో కొత్తగా వచ్చిన శ్రీచరణికి అవకాశం దక్కుతుందని ఎవరూ ఊహించలేదు. సెలక్టర్లు అనుభవం కన్నా నైపుణ్యానికి ప్రాధాన్యం ఇవ్వడంతో కల నెరవేరింది. తొలిసారిగా ఆడిన అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీలంక పిచ్‌లపై పట్టు సాధించింది. అత్యధిక వికెట్లు పడగొట్టకున్నా సెలెక్టర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ కీలకంగా మారింది. వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో ఆ జట్టు బ్యాటర్లను కట్టడి చేయడంలో శ్రీచరణి కీలక పాత్ర పోషించింది. బ్యాటర్ల కదలికలను పసిగట్టడం, ప్రతి బంతినీ వైవిధ్యంగా విసరడం శ్రీచరణి ప్రత్యేకత. వ్యూహాత్మకంగా బంతి వేగాన్ని తగ్గించడంతో పాటు ఒక బంతిని స్పిన్ చేసి మరొక బంతిని నేరుగా వేయడం ద్వారా ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడేసేది. ఇప్పటిదాకా 17 వన్డేల్లో 22 వికెట్లు పడగొట్టిన శ్రీచరణి ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో దీప్తిశర్మ తర్వాత రెండో స్థానం దక్కించుకుంది. వరల్డ్ కప్‌లో 9 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు తీసిన చరణి ఇదే జోరు కొనసాగిస్తే భారత్‌కు మరిన్ని విజయాలు అందించడం ఖాయం అని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## బ్యాటింగ్ వైఫల్యంతో సన్‌కు ఓటమి..



సొంతగడ్డపై డబుల్ హ్యాట్రిక్ విజయాలు సాధించాలని ఉవ్విళ్లూరిన సన్ రైజర్స్ కు భంగపాటు ఎదురైంది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో - వికెట్లతో పరాజయం పాలైంది. అంతకుముందు టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ 19 ఓవర్లలోనే 165 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ సూపర్బ్ ఫిఫ్టీ (28 బంతుల్లో 61, 9 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వరణ్ చక్రవర్తికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం కేకేఆర్ టార్గెట్ ను ఈజీగా ఛేజ్ చేసింది. కేవలం 18.2 ఓవర్లలో 3వికెట్లకు 169 పరుగులు చేసి గెలుపొందింది. వన్ డౌన్ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశీ స్టన్నింగ్ ఫిఫ్టీ (47 బంతుల్లో 59, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కమిన్స్, శివాంగ్, సాఖిబ్ హుస్సేన్ కు తలో వికెట్ దక్కింది. ఈ విజయంతో కోల్ కతా తన ప్లే ఆఫ్ అవకాశాలను సజీవంగానే ఉంచుకుంది. మరోవైపు ఈ మ్యాచ్ లో గెలిస్తే టేబుల్ టాపర్ అయ్యే సువర్ణావకాశాన్ని సన్ చేజార్చుకుంది. ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన కేకేఆర్ కు ఓపెనర్లు ఫిన్ అలెన్ (13 బంతుల్లో 29, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), కెప్టెన్ అజింక్య రహానే (36 బంతుల్లో 43, 4 ఫోర్లు, 1 సిక్సర్) అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా మళ్లీ జట్టులోకి వచ్చిన ఫిన్.. ఆరంభ ఓవర్ నుంచి సిక్సర్లతో రెచ్చిపోయాడు. తక్కువ సమయమే గడిపినా కానీ ఇంపాక్ట్ వేశాడు. ఎట్టకేలకు అతడిని కమిన్స్ పెవిలియన్ కు పంపాడు. ఆ తర్వాత రఘువంశీతో కలిసి ఇన్నింగ్స్ ను రహానే ముందుకు నడిపించాడు. వీరిద్దరూ సాధికారికంగా ఆడటంతో స్కోరు బోర్డు పరుగులెత్తింది. పవర్ ప్లేలో 71 పరుగులను పిండుకుంది. రఘువంశీ-రహానే ఇద్దరు కలిసి, ఆతిథ్య బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరును నడిపించారు. ఈక్రమంలో అర్ధ సెంచరీకి చేరువైన రహానేను సాఖిబ్ హుస్సేన్ బోల్తా కొట్టించాడు. దీంతో 84 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత రింకూ సింగ్ (22 నాటౌట్) తో కలిసి ఇన్నింగ్స్ ను నడిపించే ప్రయత్నం చేశాడు రఘువంశీ. ఈక్రమంలో 39 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత రఘువంశీ ఔటైనా.. రింకూ, కామెరూన్ గ్రీన్ (3 నాటౌట్) తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

## రీ-ఎంట్రీ ధోనీ నిర్ణయంపైనే ఉంది

### ● సీఎస్కే యాజమాన్యం స్పష్టత



ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్నా సీఎస్కే అభిమానులు మాత్రం తమ ఆరాధ్య దైవం ఎంఎస్ ధోనీ స్టేడియంలోకి ఎప్పుడు వస్తాడా అని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్ ప్రారంభంలోనే పిక్క కండరాల గాయం బారిన పడిన ఎంఎస్ ధోనీ.. ఇప్పటివరకు సీఎస్కే ఆడిన 9 మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఆడలేదు. అయితే తాజాగా ఆయన ఫిట్‌నెస్‌పై సీఎస్కే యాజమాన్యానికి చెందిన ఓ ఉన్నతస్థాయి ప్రతినిధి కీలక విషయాలను వెల్లడించారు. ధోనీ ప్రస్తుతం నెట్స్‌లో వికెట్ కీపింగ్, బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ తన పనిభారాన్ని పెంచుకుంటున్నారని జట్టు యాజమాన్యం పేర్కొంది. "ధోనీ తన రీ-ఎంట్రీ కోసం చాలా కష్టపడుతున్నారు. ఆయన శిక్షణపై పూర్తి దృష్టి సారించారు. అయితే ఆయన ఎప్పుడు మ్యాచ్ ఆడతారనేది మాత్రం ఎవరికీ తెలియదు. అది పూర్తిగా ధోనీ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది" అని సీఎస్కే ప్రతినిధి స్పష్టం చేశారు. ఫ్రాంచైజీ యజమాన్యం కూడా ధోనీపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదని.. ఆయన సిద్ధంగా ఉన్నానని చెబితేనే బరిలోకి దిగుతారని సమాచారం. ఈ సీజన్‌లో ధోనీ లేకపోవడం సీఎస్కే ప్రదర్శనపై స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు 9 మ్యాచ్‌ల్లో కేవలం 4 విజయాలతో ఆరో స్థానంలో ఉంది. ధోనీ లేని మిడిలార్డర్ తడబడుతుండటంతో ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. జట్టుకు వెన్నెముకగా ఉండే ధోనీ గైర్హాజరీతో పాటు ఆయుష్ మాత్రే, ఖలీల్ అహ్మద్, నాథన్ ఎల్లిస్ వంటి కీలక ఆటగాళ్లు గాయాల పాలుకావడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. మే 5న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో సీఎస్కే తన తదుపరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లోనైనా ధోనీ మైదానంలోకి అడుగుపెడతారో లేదో చూడాలి. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో చెన్నైకి 5 టైటిళ్లు అందించి, 10 సార్లు ఫైనల్ చేర్చిన ధోనీని ఈ సీజన్‌లో కనీసం ఒక్కసారైనా పసుపు రంగు జెర్సీలో చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు. మ్యాచ్ రోజు టాస్ సమయంలోనే దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఐపీఎల్‌లో 'గర్ల్‌ఫ్రెండ్ కల్చర్'పై బీసీసీఐ ఆగ్రహం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో కొందరు ఆటగాళ్లు తమ గర్ల్ ఫ్రెండ్స్‌తో తిరుగుతూ కనిపిస్తున్న ఫోటోలు, వీడియోలు తీవ్ర దుమారానికి దారితీస్తున్నాయి. ఈ విషయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్లేయర్స్ అంతా తమ ప్రియురాళ్లతో కలిసి టీమ్ బస్సుల్లో ప్రయాణిస్తూ, హోటళ్లలో బస చేస్తూ తరచుగా కనిపించడమే ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో బీసీసీఐ చర్చలు జరిపి ఓ కీలక నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తుందని తెలిసింది. హార్దిక్ పాండ్య, యశస్వి జైస్వాల్, ఇషాన్ కిషన్, అర్ష్‌దీప్ సింగ్ వంటి పలువురు ఆటగాళ్లు తమ స్నేహితురాళ్లతో కలిసి ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో తిరుగుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారం బీసీసీఐ దృష్టికి చేరడంతో వెంటనే చర్యలపై చర్చ మొదలైనట్లు తెలుస్తోంది. బీసీసీఐ పాలసీ ప్రకారం ఆటగాళ్లతో కలిసి ప్రయాణించడానికి, హోటళ్లలో బస చేయడానికి కేవలం భార్యలు, కుటుంబ సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుంది. అయితే, 'అఫీషియల్ గర్ల్‌ఫ్రెండ్'(అధికారికంగా ప్రకటించిన) అనే పేరుతో కొందరు అనుమతులు పొందుతున్నారన్న వార్తలు బోర్డును ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అసలు ఇలాంటి నిబంధన ఎక్కడి నుంచి వచ్చిందనే అంశంపై బీసీసీఐలోనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే కొంతమంది ఆటగాళ్ల భాగస్వాములు సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్లుగా ఉండటం కూడా వివాదానికి దారితీసింది. వారు గతంలో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినట్లు వచ్చిన ఆరోపణలు బీసీసీఐకి మరింత చిక్కులు తెచ్చాయి. ఇది యాంటీ కరప్షన్ యూనిట్‌కు కూడా ఆందోళన కలిగిస్తున్న అంశంగా మారింది. ఇదే సమయంలో కొందరు ఆటగాళ్లు తమ పార్టనర్స్‌తో వ్యక్తిగత విభేదాలకు దిగినట్లు, పోలీస్ ఫిర్యాదుల వరకూ వెళ్లినట్లు సమాచారం. ఈ పరిణామాలు ఐపీఎల్‌తో పాటు బీసీసీఐ ప్రతిష్ఠపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. "ఇప్పుడే ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో ఇది మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. జట్టు బస్సుల్లో కూడా ఆటగాళ్లు తమ గర్ల్‌ఫ్రెండ్స్ కోసం వేచి ఉండే ఘటనలు గమనించాం. ఇలాంటి అంశాలపై సమగ్ర విచారణ అవసరం" అని బీసీసీఐకి చెందిన ఒక అధికారి పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై బీసీసీఐ త్వరలోనే సమగ్ర విచారణ చేపట్టే అవకాశముందని సమాచారం. నిబంధనలు ఉల్లంఘించిన ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకునే దిశగా బోర్డు ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఆటగాళ్ల ప్రవర్తన మరోసారి చర్చనీయాంశంగా మారగా, బీసీసీఐ తీసుకునే నిర్ణయాలు ఇప్పుడు కీలకంగా మారాయి. ఇదిలా ఉండగా ఐపీఎల్ సీజన్ ప్రారంభమవగానే వాటితో పాటు వివిధ రకాల స్కామ్‌లు కూడా మొదలవుతాయి. అందులో భాగంగా కొత్తగా ఐపీఎల్ టికెట్ల పేరుతో ఓ మోసం బయటపడింది. కొందరు మోసగాళ్లు ప్రముఖుల పేర్లతో ఫోన్ కాల్స్, నకిలీ అధికారిక లేఖలను ఉపయోగించి ఐపీఎల్ టికెట్లను సంపాదిస్తున్నారు. ఈ మేరకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసులు ఆ మోసాన్ని బట్టబయలు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉప్పల్ స్టేడియంలో టికెట్ల కోసం అశోక్ అనే వ్యక్తి, మరో ఇద్దరితో కలిసి తాము న్యాయమూర్తులు, ఉన్నతాధికారులమంటూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కార్యవర్గ సభ్యులకు ఫోన్ కాల్స్ చేశారు.

# జైహనుమాన్‌లో అక్షయ్ ఖన్నా ?



టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను హాలీవుడ్ రేంజ్‌లో విస్తరిస్తున్నారు. ప్రస్తుతం అందరి కళ్లు ఆయన ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'జై హనుమాన్'పైనే ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ సినిమాలో ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్‌కు సంబంధించి ఇప్పుడు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా నటనకు ఫిదా అయిన ప్రశాంత్ వర్మ, ఆయనను 'జై హనుమాన్' ప్రాజెక్టులోకి కూడా ఆహ్వానించినట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ యూనివర్స్‌లోని 'మహాకాళి' చిత్రంలో అక్షయ్ ఖన్నా 'శుక్రాచార్యుడి' గా కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అక్షయ్ ఖన్నా పోషించబోయే పాత్రపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 'మహాకాళి'లో ఆయన చేస్తున్న శుక్రాచార్యుడి పాత్రకు, 'జై హనుమాన్'లోని పాత్రకు ఏమైనా లింక్ ఉంటుందా? లేక ఇది సరికొత్త పాత్రనా? అన్నది మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రశాంత్ వర్మ తన యూనివర్స్‌లోని పాత్రలను ఒకదానితో ఒకటి అనుసంధానించడంలో దిట్ట కాబట్టి, అక్షయ్ ఖన్నా ఎంట్రీ ఈ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తోంది. కేవలం బాలీవుడ్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొనే కాకుండా, పాత్రకు ఉన్న వెయిటేజ్ కారణంగానే ఆయనను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. క 'జై హనుమాన్'లో కన్నడ స్టార్, 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ హనుమంతుడుగా చేస్తున్న విషయం తెలిసిందే. రిషబ్ శెట్టి లాంటి పవర్‌ఫుల్ పర్ఫార్మర్‌కు తోడు అక్షయ్ ఖన్నా వంటి వెర్సటైల్ యాక్టర్ తోడవ్వడం సినిమాకు పెద్ద అసెట్ కానుంది. ప్రశాంత్ వర్మ విజన్ ప్రకారం, ఈ యూనివర్స్‌లో ప్రతి పాత్రకు ఒక ప్రాముఖ్యత ఉంటుంది, కాబట్టి అక్షయ్ ఖన్నా రోల్ కూడా కథను మలుపు తిప్పేలా ఉంటుందని టాక్. మొత్తానికి ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను పాన్-ఇండియా లెవల్‌లో స్టాం÷-రగ్‌గా బిల్డ్ చేస్తున్న తీరు చూస్తుంటే, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం ఖాయమనిపిస్తోంది. 'జై హనుమాన్'లో అక్షయ్ ఖన్నా రోల్‌కు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

--------------------

# సొంత కథతో సిద్ధం అవుతున్న రామ్



దేవదాసుతో వెండితెరకు పరిచయమైన రామ్ తన ఎనర్జీతో, డ్యాన్స్‌తో, యాక్టింగ్‌తో టాలీవుడ్‌ను ఊపేశాడు. లవర్ బాయ్‌గా అమ్మాయిల మనసు గెలిచిన రామ్, ఇస్మార్ట్ శంకర్ తో మాస్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. కానీ, గడిచిన కొంతకాలంగా రామ్ కెరీర్ ఒక విచిత్రమైన సందిగ్ధంలో పడింది. వరుస ఫ్లాపులు.. అంచనాలు తప్పిన లెక్కలు. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రామ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్. రామ్ కెరీర్‌ను ఒకసారి గమనిస్తే.. అటు క్లాస్ సినిమాలతో పాటు, మాస్ సినిమాలతోనూ సత్తా చాటుకున్నారు. ఇక కరోనా కు ముందు వచ్చిన ఇస్మార్ట్ శంకర్ రామ్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచింది. పూరీ జగన్నాథ్ మార్క్ మేనరిజమ్స్‌తో రామ్ ఊరమాస్ అవతారంలో అదరగొట్టాడు. కానీ ఆ తర్వాత వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద, చివరకు డబుల్ ఇస్మార్ట్ కూడా ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోయాయి. రీసెంట్ మూవీ ఆంధ్రా కింగ్ కథ పరంగా బాగుందని ప్రశంసలు దక్కించుకున్నా, కమర్షియల్‌గా రామ్‌కు కావాల్సిన పెద్ద బ్రేక్ ఇవ్వలేకపోయింది. దీంతో రామ్ తన కెరీర్ పట్ల పూర్తిస్థాయి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఒక హీరో వరుస ఫ్లాపుల్లో ఉంటే కొత్త దర్శకుల కోసం వెతుకుతారు. కానీ రామ్ ఆలోచన డిఫరెంట్‌గా ఉంది. తన బలాలు ఏంటి? బలహీనతలు ఏంటి? అనేది ఒక నటుడిగా తనకన్నా బాగా ఇంకెవరికి తెలుస్తుంది అనుకున్నాడట. అందుకే తన తదుపరి సినిమాకు తానే కథను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. మొదట కథ ఇచ్చి వేరే దర్శకుడితో చేయిద్దాం అనుకున్నా, చివరి నిమిషంలో మనసు మార్చుకుని మెగాఫోన్ పట్టాలని డిసైడ్ అయ్యాడట. సినిమాల ఎంపికలోనూ, మేకింగ్ ప్రాసెస్‌లోనూ రామ్ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. ఇప్పుడు అదే అనుభవంతో తన సొంత బ్యానర్ స్రవంతి మూవీస్ లో ఈ భారీ ప్రాజెక్టును తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో అడవి శేష్, విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోస్ తమ సొంత కథలతో సక్సెస్ అవుతున్నారు. ఇప్పుడు రామ్ కూడా అదే బాటలో ప్రయాణించి తన ఫేట్‌ను మార్చుకోవాలని చూస్తున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న త్రిష




సీనియర్ హీరోయిన్ త్రిష కృష్ణన్ సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి సేవలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. సాధారణంగా సెలబ్రిటీలు తిరుమలకు వెళ్లడం కొత్తేమీ కాదు. అయితే ఈసారి త్రిష పర్యటన ప్రత్యేకంగా మారడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఆమె పుట్టినరోజు కావడం, మరొకటి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇదే రోజున వెలువడటం. తిరుమలలో త్రిష దర్శనానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చినట్లు కొందరు భావిస్తుండగా, మరికొందరు దీని వెనుక రాజకీయ కోణం కూడా ఉందని అంటున్నారు. ఇటీవల తమిళనాడు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన స్టార్ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేసింది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌లో ఈ పార్టీకి అనుకూల ఫలితాలు రావచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ పార్టీ విజయాన్ని కోరుకుంటూ త్రిష తిరుమలకు వచ్చిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఇక గత కొంతకాలంగా విజయ్, త్రిష మధ్య వ్యక్తిగత సంబంధంపై కూడా రూమర్లు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల మధ్య త్రిష ఈ సమయంలో తిరుమల రావడం మరింత చర్చనీయాంశంగా మారింది. అయితే మరోవైపు, ఇది పూర్తిగా వ్యక్తిగత ఆధ్యాత్మిక పర్యటన మాత్రమేనని కొందరు అభిప్రాయ పడుతున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడం కోసం త్రిష తిరుమలకు వచ్చిందని, ఇందులో ఇతర అర్థాలు వెతకాల్సిన అవసరం లేదని అంటున్నారు. మొత్తానికి తమిళనాడు ఎన్నికల ఫలితాల ఉత్కంఠ మధ్య త్రిష తిరుమల పర్యటన ట్రెండింగ్ టాపిక్‌గా మారింది. ఇక విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఈ ఎన్నికల్లో ఎలా ప్రదర్శన చేస్తుందో మరికొన్ని గంటల్లో స్పష్టత

# కల్కి-2 షూటింగ్‌లో ప్రభాస్ చేరిక

ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 -2' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిని ÷నైల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ విఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఫస్ట్ పార్ట్‌ను తెరకెక్కించిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ ఈ చిత్రాన్నినిర్మించనున్నారు.




# కెనడా షోలో దిల్జీత్‌కు ఖలిస్థానీ సెగ.. ప్రదర్శన ఆపి స్ట్రాంగ్ వార్నింగ్



ప్రముఖ పంజాబీ గాయకుడు, నటుడు దిల్జీత్ దోసాంజ్‌కు కెనడాలో చేదు అనుభవం ఎదురైంది. తన 'ఆరా టూర్'లో భాగంగా కెనడాలోని కాల్గరీలో నిర్వహిస్తున్న సంగీత కచేరీలో కొందరు ప్రేక్షకులు ఖలిస్థాన్ అనుకూల జెండాలు ప్రదర్శించడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రదర్శనను మధ్యలోనే ఆపి, జెండాలు ఊపుతున్న వారిని ఉద్దేశించి ఘాటుగా స్పందించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.షో జరుగుతుండగా కొందరు ఖలిస్థాన్ జెండాలు ఊపడం గమనించిన దిల్జీత్ వెంటనే పాట ఆపేశాడు. నిర్వాహకులను పిలిచి, ఆ వ్యక్తులను వేదిక నుంచి బయటకు పంపాలని ఆదేశించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనపై వస్తున్న విమర్శలకు సమాధానమిచ్చాడు. "నేను ఏ వేదికపైకి వెళ్లినా పంజాబ్ గురించి, దాని సమస్యల గురించే మాట్లాడతాను. గతేడాది 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కేబీసీ) షోకు వెళ్ళింది కూడా పంజాబ్ కోసమే. జాతీయ మీడియా పంజాబ్ గురించి మాట్లాడటం లేదంటారు, అందుకే నేను అక్కడికి వెళ్లి పంజాబ్ సమస్యలను ప్రస్తావించాను" అని స్పష్టం చేశాడు.



# ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా

బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పుడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది. ఇటీవల జరిగిన పలు సినీ వేడుకలు, ప్రైవేట్ పార్టీల్లో వీరిద్దరూ జంటగా కనిపించడంతో అభిమానులకు ముందే అనుమానం వచ్చింది. కొన్నిరోజులుగా వీరి రిలేషన్‌పై వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ, అధికారికంగా ఎక్కడా రివీల్ కాలేదు. ఇప్పుడు ప్రధాన మీడియా సంస్థలే కన్ఫర్మ్ చేయడంతో.. ఇద్దరి మధ్య రిలేషన్ నిజమే అనేలా ఫ్యాన్స్ కూడా ఫిక్స్ అవుతున్నారు. ఇద్దరు నటులు తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచినప్పటికీ, వరుసగా జంటగా కనిపిస్తుండటం మాత్రం వారి మధ్య ఏదో ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2026 ప్రారంభంలో ముంబైలో తారా సుతారియా తన కొత్త ఇంటికి మారిన సమయంలోనూ ఈ జోడీ సందడి చేయడం విశేషం. సోషల్ మీడియాలో నెటిజన్లు వీరిని 'పవర్ కపుల్' అంటుంటే.. వీరి క్లాసిక్, సైలెంట్ పర్సనాలిటీలు ఒకరికొకరు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com